RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
తెలంగాణ తల్లి
Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:32 MONDAY,JUNE 29,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :32 సోమవారం, జూన్ 29, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## త్యాగం అంటే కేవలం ఎలక్షన్, సెలక్షన్, కలెక్షన్..
# బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ ధ్వజం

తెలంగాణ పత్రిక : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం నల్లగొండ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన బహిరంగ సభలో మాట్లాడుతూ.. భారత్ రాష్ట్ర సమితి పార్టీపై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ నిఘంటువులో త్యాగం అంటే కేవలం ఎలక్షన్, సెలక్షన్, కలెక్షనేనని ఎద్దేవా చేశారు. వేలాది మంది అమరవీరుల బలిదానాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను, బీఆర్ఎస్ నేతలు తమ సొంత ఖాతాలో వేసుకోవాలని చూడటం హాస్యాస్పదమన్నారు. నిజమైన త్యాగానికి అర్థం కాంగ్రెస్ నేతల్లోనూ, ఉద్యమకారుల్లోనూ కనిపిస్తోందని స్పష్టం చేశారు. వేలాది మంది అమరవీరుల బలిదానాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను, బీఆర్ఎస్ నేతలు తమ సొంత ఖాతాలో వేసుకోవాలని చూడటం హాస్యాస్పదమన్నారు. నిజమైన త్యాగానికి అర్థం కాంగ్రెస్ నేతల్లోనూ, ఉద్యమకారుల్లోనూ కనిపిస్తోందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వందేళ్లకు సరిపడే మిగతా2లో

## నల్గొండలో హ్యామ్ రోడ్ల ప్రాజెక్టులకు సీఎం రేవంత్ శ్రీకారం



రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ. 13.06 వేల కోట్ల అంచనా వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 34 ప్యాకేజీలుగా 6,092 కి.మీ. పొడవు గల 441 రహదారులను విస్తరించే కార్యక్రమం పైలాన్ ఆవిష్కరణతో ప్రారంభమైంది. పైలాన్ ఆవిష్కరించిన తర్వాత ముఖ్యమంత్రి గారు స్థానికులను పలకరిస్తూ వారితో కరచాలనం చేస్తూ ముందుకు కదిలారు. 2



మాజీ ప్రధానమంత్రి, 'భారతరత్న' స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ముఖ్యమంత్రితో పాటు పీవీ గారికి నివాళులు అర్పించినవారిలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ఉన్నారు.



## వరి పండించడంలో.. కొనడంలో దేశంలోనే
# నంబర్ వన్ మనమే

తెలంగాణ పత్రిక : వరి పండించడంలో.. ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ నంబర్‌వన్ అని అన్నారు పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తెలంగాణ దేశంలోనే అత్యధిక వరి ధాన్యాన్ని పండించి రైతుల నుంచి కొనుగోలు చేసిన రాష్ట్రంగా నిలిచిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నల్లగొండలో మాట్లాడుతూమిగతా12లో

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి



హైదరాబాద్, జూన్ 28 ధర్మఘంట : ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు తెలంగాణ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. పోలియో రహిత తెలంగాణ లక్ష్యంగా తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ఆరోగ్య మిగతా2లో



# పూటకో పార్టీ పేరు మార్చుకునే మీరు మమ్మల్ని విమర్శిస్తారా

తెలంగాణ పత్రిక : 'మొన్న టీఆర్ఎస్, నిన్న బీఆర్ఎస్.. ఇలా పూటకో పార్టీ పేరు మార్చుకునే మీరు మమ్మల్ని విమర్శిస్తారా?' అంటూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో మంత్రి కోమటి రెడ్డి.. బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర అభివృద్ధి, మిగతా12లో

# అన్నదాతలకు అండగా 'ప్రజా ప్రభుత్వం'..



-ఈనెల 30న చింతకానిలో సీఎం రేవంత్‌రెడ్డి 'రైతు ఆశీర్వాద సభ'..
-రైతులకు సంకెళ్లు వేసిన నాటి పాలకులా నేడు మొసలి కన్నీరు కార్చేది?
-భారీ వర్షాలొచ్చినా సభ విజయవంతం కావడం ఖాయం.
-ఏర్పాట్ల పరిశీలన అనంతరం మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి 2

# 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'..

-ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం
-'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్' అవార్డుతో సత్కారం
-పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి గుర్తింపుగా ఈ గౌరవం -సెషెల్స్‌కు 'మేడ్ ఇన్ ఇండియా' గస్తీ నౌక, వాహనాలు అందజేత -మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్‌లో ప్రధాని



ధర్మఘంట: ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి మిగతా2లో



## ఆ సినిమా టైటిల్ కు అర్థం ఏమిటో పవన్ కల్యాణ్ ను అడగండి

- 'ఇడుపు కాయితం' టైటిల్‌పై రాజుకున్న వివాదం
- అర్థం తెలియాలంటే పవన్‌ను అడగాలన్న కవిత
- తెలంగాణ యాసను రేవంత్ రెడ్డి కాపాడటం లేదని విమర్శ
- ఉప్పల్‌లో జూలై 2న భూపోరాటానికి పిలుపు

2



# రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లావ్యాప్తంగా భారీగా తరలివచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..ం

ధర్మఘంట జూన్ 28 ఖమ్మం : ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో ఈ నెల 30న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, మిగతా2లో

# హనుమకొండలో ఘోర రోడ్డు ప్రమాదం..

-ఇంట్లోకి దూసుకెళ్లిన కారు, ఒకరి మృతి -కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామ సమీపంలో ఘటన -ముగ్గురికి తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం -కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు 2

# సౌదీలో ఘోర ప్రమాదం..

-సౌదీ అరేబియాలో కుప్పకూలిన అరామ్కో హెలికాప్టర్
-ప్రమాదంలో 14 మంది సౌదీ పౌరులు మృతి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాద్


# నల్గొండలో హ్యామ్ రోడ్ల ప్రాజెక్టులకు సీఎం రేవంత్ శ్రీకారం

తెలంగాణలో రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా పర్యట నలో భాగంగా కనగల్ ఏఎంసీ మార్కెట్ యార్డ్ ప్రాంగణ ంలో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ రోడ్ల అభివృద్ధి పనులకు సంబంధించిన పైలాన్‌ను ఆవిష్కరిం చారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.13,006 కోట్ల వ్యయ ంతో చేపట్టనున్న భారీ రహదారుల నిర్మాణ పనుల కు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు జైవీర్ రెడ్డి, బాలు నాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 34 ప్యాకేజీల్లో 6,092 కిలోమీటర్ల మేర 441 రహదారులను హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ విధానంలో అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుతో రాష్ట్రంలోని ప్రధాన రహదారుల అనుసంధానం మెరుగుపడటం సహా రవాణా వ్యవస్థ మరింత వేగవంతం కానుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ప్రయాణ సౌకర్యా లు మెరుగుపడి ఆర్థిక కార్యకలాపాలకూ ఊతమి స్తాయని ప్రభుత్వం భావిస్తోంది. నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నల్గొండ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలో రూ.83 కోట్ల వ్యయంతో చేపట్ట నున్న డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ఫేజ్-1 పనులకు శంకుస్థాపన చేశారు. నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా రహదారులు, తాగునీటి వంటి మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాజెక్టు లను ప్రారంభించడం ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఈ కార్యక్రమాలు స్పష్టం చేస్తున్నాయి.

# త్యాగం అంటే కేవలం ఎలక్షన్, సెలక్షన్, కలెక్షన్.. బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ ధ్వజం

వేలాది మంది అమరవీరుల బలిదానాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను, బీఆర్ఎస్ నేతలు తమ సొంత ఖాతాలో వేసుకోవాలని చూడటం హాస్యాస్పదమన్నారు. నిజమైన త్యాగానికి అర్థం కాంగ్రెస్ నేతల్లోనూ, ఉద్యమకారుల్లోనూ కనిపిస్తోందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వందేళ్లకు సరిపడే విధ్వంసం సృష్టించిందని, అధికారం కోల్పోయామనే అక్కసుతో కేసీఆర్ కుటుంబం ఇప్పుడు రాష్ట్రంపై విషం చిమ్ముతోందని సీఎం ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనకు, తమ ముప్పై నెలల కాంగ్రెస్ పాలనకు మధ్య బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. స్పీకర్‌కు లేఖ రాసి, ఇరు పార్టీల మేనిఫెస్టోలపై సభలోనే ముఖాముఖి నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి 4 కోట్ల మంది ప్రజల ఆశీర్వాదం ఉందన్న సీఎం రేవంత్.. 30 నెలల కాలంలోనే పేదల సంక్షేమం కోసం లక్ష కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేశామని వెల్లడించారు. రాష్ట్రంలో పేదలందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఫామ్‌హౌస్‌లో ఉన్న కేసీఆర్ తింటున్నది, తెలంగాణలోని తండాల్లో ఉన్న పేదలు తింటున్నది ఒకే బియ్యమే అన్నారు. అనుమానం ఉంటే కేటీఆర్.. తండాలకు వెళ్లి చూసుకోవచ్చని హితవు పలికారు. అలాగే, మహిళల కష్టాలను తీరుస్తూ కేవలం రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని రేవంత్ రెడ్డి గర్వంగా ప్రకటించారు. కేసీఆర్ కుటుంబానికి మళ్లీ పదవులు ఇచ్చేందుకు తెలంగాణ ప్రజలు ఏమాత్రం సిద్ధంగా లేరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. త్యాగానికి అసలైన నిర్వచనం చెప్పాలంటే 1969 తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకున్న కొండా లక్ష్మణ్ బాపూజీని గుర్తుచేసుకోవాలన్నారు. అలాగే మలిదశ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం తన పదవిని త్యాగం చేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిది అసలైన త్యాగమని కొనియాడారు.

# అన్నదాతలకు అండగా 'ప్రజా ప్రభుత్వం'..

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సాహసోపేత నిర్ణయాలతో అన్నదాతలకు కొండంత అండగా నిలుస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈనెల 30వ తేదీ మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న 'రైతు ఆశీర్వాద సభ' ఏర్పాట్లను ఆదివారం ఆయన ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల భారీ బలగంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ స్థలాలను అంగుళం అంగుళం వీక్షించి, వాతావరణ మార్పులను తట్టుకునేలా జర్మన్ హ్యాంగర్లతో అద్భుతమైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

**వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి పైసలు...**

అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో భారీ వర్షాల సూచనలు ఉన్నప్పటికీ, ఏ విపత్తు ఎదురైనా ఈ సభ అనుకున్న దానికంటే డబుల్, త్రిబుల్ సక్సెస్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గత రెండున్నరేళ్లుగా ఈ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను అక్షరాలా నిలబెట్టుకుంటూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో క్యాబినెట్ సాహసోపేత నిర్ణయం తీసుకుని, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం మానవీయ కోణంలో కొనుగోలు చేసిందని గుర్తుచేశారు. కేవలం కొనడమే కాకుండా, కొన్ని వారం రోజుల లోపలే రైతుల అకౌంట్లలో పైసలు వేసిన నిఖార్సైన రైతు పక్షపాత ప్రభుత్వం ఇది అని కొనియాడారు.

**రైతు ద్రోహులే నేడు కపట ప్రేమికులు..**

గత పదేళ్ల పాలకుల తీరుపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. కేంద్ర, రాష్ట్రాల్లో గతంలో అధికారంలో ఉన్నవాళ్లు నేడు ఈ ప్రభుత్వంపై అనవసరంగా అవాకులు, చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ప్రజలు తమ వైపు చూడటం లేదనే తీవ్ర ఫ్రస్ట్రేషన్‌లోనే వాళ్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. "ఇదే ఖమ్మం పట్టణంలో గతంలో వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు, రైతుల కష్టాలు పట్టించుకోకుండా, నడిరోడ్డుపై అన్నదాతలకు సంకెళ్లు వేసి జైలుకు పంపించిన దుర్మార్గాన్ని ఈ జిల్లా ప్రజలు ఎన్నటికీ మరవరు. నాడు రైతులను విస్మరించి, హింసించిన వాళ్లే.. నేడు మొసలి కన్నీరు కారుస్తూ కపట ప్రేమ ఒలకబోస్తున్నారు. ఈ రాజకీయ డ్రామాలను రైతులందరూ గమనిస్తూనే ఉన్నారు" అని హెచ్చరించారు. జిల్లా సీనియర్ నేత, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేలందరినీ కలుపుకుని ఈ సభను ఒక చారిత్రాత్మక విజయంగా మలుస్తామన్నారు.

**ఇందిరమ్మ రాజ్యంలో రికార్డు స్థాయి ప్రగతి..**

ఈ ప్రభుత్వం పేద ప్రజలందరికీ అండగా ఉండే ఇందిరమ్మ రాజ్యమని సభ ఏర్పాట్ల పరిశీలనలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే రికార్డు స్థాయిలో 72,000 ఉద్యోగాలు ఇచ్చామని, రాబోయే రోజుల్లో మరిన్ని వేలాది నోటిఫికేషన్లు ఇస్తామని ప్రకటించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు సాగుతున్నాయన్నారు. ఇండ్ల నిర్మాణంలో ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే నిధులు జమ చేస్తున్నామని, రూరల్ ప్రాంతాలకు 2.5 లక్షలు, అర్బన్ కు లక్ష ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తామని, రహదారుల అభివృద్ధి కోసం రూ. 22,000 కోట్లను సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేయడం విశేషమని తెలిపారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, తోట దేవీ ప్రసన్న, వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్ర మోహన్, కమిషనర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీ సునీల్ దత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈ నెల 30న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా రైతులు భారీ సంఖ్యలో ఈ సభకు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం, ప్రధాన వేదిక, రైతుల కూర్చునే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వర్షం వచ్చినా కార్యక్రమానికి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నీరు నిల్వ కాకుండా అవసరమైన చర్యలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ సదుపాయాలు, వాహనాల రాకపోకల నిర్వహణ, రైతుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకుని, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యుడు రాందాసు నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సౌదీలో ఘోర ప్రమాదం..

సౌదీ అరేబియాలో ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ప్రభుత్వ రంగ దిగ్గజ చమురు సంస్థ సౌదీ అరామ్కోకు చెందిన హెలికాప్టర్ కుప్పకూలడంతో అందులో ప్రయాణిస్తున్న 14 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మృతులంతా సౌదీ జాతీయులేనని సౌదీ ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. సౌదీ తూర్పు తీరంలోని రస్ తనూరా ప్రాంతంలో ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుం ది. ఈ విషయాన్ని ఇంధన మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు ధ్రువీకరించినట్లు సౌదీ ప్రెస్ ఏజెన్సీ తన కథనంలో పేర్కొంది. ప్రమాదంపై సౌదీ ప్రభుత్వం ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. అయితే, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. రస్ తనూరా ప్రాంతం సౌదీ ఇంధన రంగానికి అత్యంత కీలకం. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఎగుమతి టెర్మినల్స్‌లో ఒకటి ఇక్కడే ఉంది. ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా దాదాపు నాలుగు నెలల పాటు నిలిచిపోయిన కార్యకలాపాలు శు క్రవారమే ఇక్కడ తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజా ప్రమాదం జరగడం గమనార్హం. మృతుల కుటుంబాలకు ఇంధన మంత్రిత్వ శాఖ ప్రగాఢ సంతాపం తెలియజేసింది. దర్యాప్తు పూర్తయితే ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

పోలియో రహిత తెలంగాణ లక్ష్యంగా తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది విస్తృత చర్యలు చేపడుతున్నారని వివరించారు. బోరబండ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈరోజు(ఆదివారం) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా సీషెల్స్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'ను ప్రదానం చేసింది. హరిత భవిష్యత్తు కోసం ప్రధాని మోదీ దార్శనికతను ఈ అవార్డు గుర్తించింది. ప్రస్తుతం ప్రధాని మోదీ మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్‌లో ఉన్నారు. ఆ దేశ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పర్యటనలో భాగంగా ఆయన సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినితో సమావేశమయ్యారు. అంతకుముందు, ప్రధానికి స్టేట్ హౌస్‌లో గౌరవ వందనం లభించింది. ఈ సందర్భంగా, 'మేడ్ ఇన్ ఇండియా' ఫాస్ట్ ప్యాట్రోల్ వెసెల్ (ఖీూఎ) పీఎస్ లెస్ప్వార్‌తో పాటు ఆరు అంబులెన్స్‌లు, 10 యుటిలిటీ వాహనాలు, ఐదు లేజర్ రేడియల్ బోట్లను సీషెల్స్‌కు ప్రధాని మోదీ అందజేశారు. ఈ సహాయం సీషెల్స్ సముద్ర నిఘా సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ పేర్కొంది. అనంతరం ఇరు దేశాల నేతలు కలిసి సీషెల్స్ నేషనల్ బొటానికల్ గార్డెన్‌లో అరుదైన 'కోకో డి మెర్' మొక్కను నాటారు. కాగా, ప్రధాని మోదీకి అంతర్జాతీయ పురస్కారాలు రావడం ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది మే నెలలో ఆహార భద్రతకు చేసిన సేవలకు గాను ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఖీూూ) అత్యున్నత పురస్కారం 'అగ్రికోలా మెడల్' అందుకున్నారు. గతంలో 2018లో సియోల్ శాంతి బహుమతి, ఐక్యరాజ్యసమితి 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్' అవార్డులు కూడా ఆయనను వరించాయి.

## ఆ సినిమా టైటిల్ కు అర్థం ఏమిటో పవన్ కల్యాణ్ ను అడగండి

టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఇడుపు కాయితం' అనే సినిమా టైటిల్‌పై జరుగుతున్న ప్రచారాన్ని ప్రస్తావిస్తూ, ఆ పదానికి అసలైన అర్థం తెలియాలంటే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను అడగాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఉప్పల్‌లో తన పార్టీ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రియదర్శి, నాగదుర్గ ప్రధాన పాత్రల్లో తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'ఇడుపు కాయితం' సినిమా టైటిల్‌పై సోషల్ మీడియాలో కొద్ది రోజులుగా తీవ్ర దుమారం రేగుతోంది. ముఖ్యంగా కొందరు ఆంధ్ర నెటిజన్లు తెలంగాణ యాసను, ఈ పదాన్ని కించపరిచేలా ట్రోల్ చేస్తుండటం వివాదానికి దారితీసింది. ఈ నేపథ్యంలో కవిత స్పందిస్తూ, తెలంగాణ భాష, అస్తిత్వంపై దాడి జరుగుతున్నా కాంగ్రెస్, బీజేపీ, చివరికి సొంత పార్టీ బీఆర్ఎస్ కూడా మౌనంగా ఉండటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. "రాష్ట్రంలో మరోసారి ఉద్యమకాలం నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. అప్పుడు మనల్ని, మన భాషను ఎలా అయితే అవాకులు చెవాకులు పేలారో, ఇప్పుడు మళ్లీ అదే తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మనమందరం ఈ విషయాన్ని గమనించుకోవాలి. నిన్నగాక మొన్న 'ఇడుపు కాయితం' అనే పేరుతో ఒక సినిమా వచ్చింది. ఈ పేరు అర్థం కావడం లేదంటూ కొందరు దానిపై ట్రోలింగ్ చేస్తున్నారు. తెలంగాణ యాసను అవమానించడమే దీని వెనుక ఉన్న ఉద్దేశం. నేను ఒకటే సూటిగా అడుగుతున్నా... 'ఇడుపు కాయితం' అంటే అర్థం తెలియకపోతే, వెళ్లి సినిమా నటుడు పవన్ కళ్యాణ్‌ను అడగండి. ఆయనకు ఆ పదం అర్థం బాగా తెలుసు, కచ్చితంగా వివరిస్తారు. మా భాషను, యాసను అవహేళన చేసినందుకే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. ఇంకోసారి ఇటువంటి వెకిలి ప్రయత్నాలు చేయకండి. ఒకరి భాషను ఒకరం, ఒకరి సంస్కృతిని ఒకరం గౌరవించుకుందాం. అందరం కలిసే ఉందాం. కానీ, తెలంగాణను అవమానిస్తాం, మా భాషను కించపరుస్తాం అంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. ఈరోజు తెలంగాణ భాషను ఇంతగా కించపరుస్తున్నా కాంగ్రెస్ పార్టీ నోరు మెదపదు. ఎందుకంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేదు. ఇక బీజేపీ సంగతి సరేసరి. దేశంలోని సమస్యలు తప్ప, తెలంగాణ గురించి వారికి పట్టదు. బీఆర్ఎస్ పార్టీ కూడా మాట్లాడదు. ఎందుకంటే, అందులో ఓ గుంటనక్క ఉంది. ఆయన వ్యాపారాలన్నీ ఇప్పటికీ ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారితోనే ముడిపడి ఉన్నాయి" అని ఆరోపించారు.

## హనుమకొండలో ఘోర రోడ్డు ప్రమాదం..

మృతుడిని కరీంనగర్ జిల్లా లక్ష్మీపూర్‌కు చెందిన కళ్లెం శ్రీనివాస్‌గా గుర్తించారు. ఉప్పల్ గ్రామంలో తన స్నేహితుడిని దింపి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ దుర్ఘటనతో ఉప్పల్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

-ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష
-టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం

నిర్మల్ జిల్లా ప్రతినిధి బాసర,జూన్ 28 (తెలంగాణ పత్రిక)

పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇటీవల చోరీ జరిగిన మహంకాళి అమ్మవారి



ఆలయాన్ని మంత్రి సందర్శించి ఘటనపై ఆరా తీశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అంతకుముందు ఇంద్రప్రస్థ గెస్ట్ హౌస్‌లో బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులు, టెండర్ల ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి, ఆలయ ఈవో అంజనాదేవితో మంత్రి సమీక్ష నిర్వహించారు. టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్, బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

-చిన్నారుల భవిష్యత్తుకు రక్షణ కవచం
-పల్స్ పోలియో!
-పోలియో రహిత సమాజమే లక్ష్యం
-మన పిల్లల భవిష్యత్తు మన చేతుల్లో
-చిన్నారుల ఆరోగ్యం మనందరి బాధ్యత..
-ప్రతి చిన్నారి చిరునవ్వు కోసం పోలియోను శాశ్వతం గా దూరం చేద్దాం
-ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 28 ( తెలంగాణ పత్రిక (

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆదివారం రోజున నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొని వైద్యాధికారులు స్థానిక నాయకులతో కలిసి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ పోలీయో రహిత సమాజమేలక్ష్యంగా పల్స్ పోలియో కార్యక్రమం మొదలైందని చెప్పారు. అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి బంగారు జీవితాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు.



పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచి పోలియో రహిత సమాజం నిర్మించడం మనందరి బాధత్య అని పేర్కొన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఇందుకోసం గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పాలు, గుడ్లు , పౌష్టికాహారం ప్రభుత్వాలు అందజేసే వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలియో రహిత రాష్ట్రంగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పిల్లల ఆరోగ్యం మనందరి బాధ్యత అని తప్పనిసరిగా పల్స్ పోలియో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే విజయరమణ రావు కోరారు. పోలియో అనే రెండు చుక్కలు పిల్లలకి జీవితాంతం రక్షణగా నిలుస్తుందని రాష్ట ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో పోలియో చుక్కల కేంద్రాలను అందుబాటులో ఉంచిందని వాటిని రాష్ట ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి జిల్లా



ప్రభుత్వ ఆసుపత్రి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచి పలు పథకాలు సాధించిందని గుర్తు చేస్తూ ప్రజలందరూ ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు ఆధునీకరణ చేస్తూ త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు వైద్యం పట్ల చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రమోద్, పెద్దపల్లి మున్సిపల్ ఛైర్మన్ నూగిల్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్, ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్ స్థానిక కౌన్సిలర్ కొట్టే స్వరూప, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బూడిదగడ్డ బస్తీలో ఆషాఢమాస బోనాల జాతర

-జూలై 29 నుంచి ఆగస్టు 2 వరకు వైభవంగా ఉత్సవాలు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 28

బూడిదగడ్డ బస్తీలో ఆషాఢమాస బోనాల జాతర జూలై 29 నుంచి ఆగస్టు 2 వరకు వైభవంగా ఉత్సవాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బూడిదగడ్డ బస్తీలో వెలసిన శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం, శ్రీ బాలాత్రిపుర సుందరీ సమేత భాగ్యేశ్వర స్వామి పంచాయతన క్షేత్రం, శ్రీ పోచమ్మ దేవి క్షేత్రపాలిక అమ్మవారి దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించే ఆషాఢమాస బోనాల జాతరకు ఆలయ కమిటీ ఘనంగా ఆహ్వానం పలికింది. ఈ ఏడాది బోనాల మహోత్సవాలు జూలై 29, 2026 (బుధవారం) నుంచి ఆగస్టు 2, 2026 (ఆదివారం) వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు




పొందాలని కోరారు. ఆలయ చరిత్ర ప్రకారం, 1963లో పాశి కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం స్థాపించబడింది. అనంతరం 1995 నుంచి శ్రీ నరేంద్ర భవాని స్వామి వారి ఉపాసన బలంతో ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ వేలాది మంది భక్తుల విశ్వాస కేంద్రంగా మారింది. అమ్మవారు భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతున్నారని భక్తులు విశ్వసిస్తున్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే బోనాల జాతరను ఈసారి కూడా భక్తుల సహకారంతో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. భక్తులు తమ శక్తి మేరకు ధన, ద్రవ్య, వస్తు రూపంలో సహకారం అందించి ఉత్సవాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసింది.

**ప్రధాన కార్యక్రమాలు**

జూలై 31, 2026 (శుక్రవారం) ఉదయం 10 గంటల నుంచి శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి రథోత్సవం వైభవంగా నిర్వహించ బడుతుంది. ఆగస్టు 2, 2026 (ఆదివారం) మధ్యాహ్నం 1 గంటకు భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భక్తులందరూ కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి అనుగ్ర హాన్ని పొందాలని ఆలయ కమిటీ కోరింది. బోనాల జాతర సందర్భంగా ప్రత్యేక అలంకరణలు, పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది.

# ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి



-పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 28

ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా పాల్వంచ మండలం ఇందిరా నగర్ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్, జిల్లాలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా



మిగిలిపోకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులకు ఈ నెల 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లే ఆరోగ్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయిస్తామని తెలిపారు. ప్రయాణాల్లో ఉన్న కుటుంబాలు బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఇటుక బట్టీలు, వ్యవసాయ



పనులు, నిర్మాణ ప్రదేశాలు, ఇతర పని ప్రదేశాల్లో ఉన్న చిన్నారులకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

-కిష్టంపేట గ్రామ సర్పంచ్ మొకానపెల్లి దేవరాజులి



చందుర్తి, జూన్ 28,తెలంగాణ పత్రిక.

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ ఆవరణలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొకానపెల్లి దేవరాజు మాట్లాడుతూ... నిండైన జీవితానికి రెండు చుక్కలు పల్స్ పోలియో చుక్కలు అని అన్నారు. పుట్టిన నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త, వార్డు సభ్యులు,గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణం కోసం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో యజ్ఞం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 28, తెలంగాణ పత్రిక

గత కొన్ని రోజులుగా నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, లోక కళ్యాణం, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ భగవంతు రావు నగర్‌లోని గాయత్రి మాత ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రత్యేక యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య హోమాన్ని నిర్వహించగా, విశ్వహిందూ పరిషత్ నాయకులు, కార్యకర్తలు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వేములవాడ పట్టణ అధ్యక్షులు పల్లె శ్యాంసుందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి గోపాల్, చందనము రాజేష్, ఉపాధ్యక్షులు చేకుర్తి నవీన్,అజయ్ విశాల్, సహ కార్యదర్శి పుల్లూరిఆంజనేయులు, సామాజిక సమరసత ప్రముక్ జక్కం శివప్రసాద్, బజరంగ్దళ్ సహ సంయోజక్ హర చారి శ్రీరామ్ శర్మ,సాయి కృష్ణ, జిల్లా సహ్ కార్యదర్శిలు గడప కిషోర్ రావు, నాగులరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సకాలంలో వర్షాలు కురిసి రైతులు పంటలు సమృద్ధిగా పండించి సుఖసంతోషాలతో జీవించాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం,ఆరోగ్యం,ఆయురారోగ్యాలు కలగాలనిగాయత్రిమాతను ప్రార్థించినట్లు తెలిపారు.

# రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

-మండల వ్యవసాయాధికారి రచన




ముధోల్:27జూన్(తెలంగాణ పత్రిక)

కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకం కోసం జులై 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ రచన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ సంవత్సరం రైతులు నూతన పట్టా పాసుబుక్ ను 15-06-2026 లోపు కలిగి ఉండాలన్నారు. రైతు భరోసా కోసం పట్టాపాస్ బుక్ (ధరణిలో రిజిస్ట్రేషన్ డ్రాఫ్ట్)బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ తో ఆలస్యం చేయకుండా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంతకుముందు రైతుబంధు దరఖాస్తులు చేసుకున్న రైతులు ఎలాంటి జిరాక్స్ లు ఇవ్వాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# “సర్”ను పకడ్బందీగా చేపట్టాలి: ఎంపిఓ.అమీర్ ఖాన్



తానూర్: 28జూన్ (తెలంగాణ పత్రిక)

ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను ప్రజలు సహకరించాలని ఎం పి ఓ అమీర్ ఖాన్ కోరారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో సందర్శించారు.తానూర్ లో పలువురు ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందించారు. ప్రతి ఇంటికి వెళ్లి రెండు చొప్పున ఓటరు సవరణ ఫారాలు అందించాలన్నారు. సర్వేను కచ్చితత్వంతో చెయాలని, ఎక్కడ నిర్లక్ష్యం చేయవద్దని “ బీఎల్ వో” లకు సూచించారు.ఆయన వెంట ఉప సర్పంచ్ ఫారూక్, కార్యదర్శి షఫిక్, తదితరులు పాల్గొన్నారు.

# అనంతారంలో అంగరంగ వైభవంగా పోచమ్మ, మహంకాళమ్మ బోనాలు



ఇల్లంతకుంట జాన్ 28 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో గ్రామ కాపు సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలు పోచమ్మ, మహంకాళమ్మ బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో, శివశక్తుల పూనకాలతో మహిళలు ఘనంగా బోనాలు ఎత్తి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామం పాడిపంటలతో కళకళలాడాలని కుల బాంధవులు అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం గ్రామ మాజీ సర్పంచులు చల్ల సరోజన నారాయణ, బొల్లం రేణుక వెంకటేశం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలే రక్షణ

-రెండు చుక్కలు పోలియో దూరం
-ఆరోగ్యవంతమైన బాల్యం కోసం పల్స్ పోలియో



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 28 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణలో ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు అందించే రాష్ట్రవ్యాప్త కార్యక్రమం జూన్ 28న ప్రారంభం కానుంది. ఈ ప్రత్యేక టీకా కార్యక్రమంలో పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా సమీప పల్స్ పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి టీకాలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఏ చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని పోలియో వైరస్ వల్ల వచ్చే ప్రమాదకరమైన వ్యాధి అని, దీనికి చికిత్స కంటే నివారణే ఉత్తమ మార్గమని తెలిపారు పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఐదేళ్లలోపు పిల్లలను సమీప పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు రాజ్యాధికార సమరభేరి సభ ఆహ్వానం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 28, తెలంగాణ పత్రిక

తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జూలై 5న భువనగిరిలో నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి మహాసభకు హాజరు కావాలని కోరుతూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో జరగనున్న ఈ మహాసభకు సంబంధించిన ఆహ్వాన పత్రికను రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్ నేతృత్వంలో పార్టీ నాయకులు



ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మర్యాదపూర్వకంగా అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సామాజిక న్యాయం, బీసీలకు రాజ్యాధికార సాధన, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ మహాసభను నిర్వహి స్తున్నట్లు తెలిపారు. సభకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అతిథిగా హాజరై విజయ వంతం చేయాలని కోరారు. అలాగే అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మంద మనోహర్, ఎల్లంతకుంట మండల అధ్యక్షులు మొగిళ్ల బాబు, బోయిన్‌పల్లి మండల అధ్యక్షులు కొంకటి శ్రీధర్, సోషల్ మీడియా కన్వీనర్ మెరుగు వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చుక్క ప్రతి చిన్నారికి రక్షణ . చిన్నారుల ఆరోగ్యం మన బాధ్యత సర్పంచ్

ఓదెల జూన్ 28 తెలంగాణ పత్రిక

ప్రతి చుక్క ప్రతి చిన్నారికి రక్షణ అని ప్రతి తల్లిదండ్రులు పోలియో కార్యక్రమంలో భాగస్వామి కావాలని ఓదెల సర్పంచ్ కనకిరెడ్డి సతీష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ పోలియో చుక్కలు అనేది పిల్లలకు పెద్ద రక్షణ అని



అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాలు ఉన్న ప్రతి చిన్నారికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు పిల్లల ఆరోగ్యం మనందరి బాధ్యత అని తప్పనిసరిగా పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రులు పాల్గొని వారి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ తో పాటు. వార్డు సభ్యులు ముద్దసాని కిరణ్ ఏ ఎన్ ఎం కృష్ణవేణి ఆశా కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు తో పాటు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# సంక్షేమం--అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

-రూ.30.32 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
440 డబుల్ బెడ్‌రూమ్ గృహాల ప్రారంభం
-అర్హులందరికీ సొంతింటి కల సాకారం చేస్తాం
-రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 28 (తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి అనే ద్వి-సూత్రాన్ని అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం భైంసా పట్టణంలో పర్యటించిన మంత్రి రూ.30.32 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలో నిర్మించిన 440 డబుల్ బెడ్‌రూమ్ గృహాలను ప్రారంభించి, లబ్ధిదారులకు ఇంటి తాళాలు, గృహ పట్టాలను పంపిణీ చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అమృత్ పథకం కింద రూ.28.18 కోట్లతో చేపట్టనున్న భైంసా పట్టణ తాగునీటి సరఫరా వ్యవస్థ ఆధునికీకరణ, కొత్త పైప్‌లైన్ల నిర్మాణం తదితర పనులకు భూమిపూజ నిర్వహించారు. అలాగే రూ.2.14 కోట్లతో చేపట్టనున్న మహదేవ్‌పూర్ చెరువు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు.



ఈ పనులు పూర్తయితే భైంసా పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు భూగర్భ జలాల మట్టాలు పెరిగి ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు.

-పర్యావరణ పరిరక్షణలో భాగంగా కార్యక్రమ ప్రాంగణంలో మంత్రి మొక్కలు నాటి, నీరు పోశారు.

అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన గృహ పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మంత్రి మాట్లాడారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భైంసా అభివృద్ధికి నిధుల కొరత లేదని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. పాల్సికర్ రంగారావు ప్రాజెక్టు కారణంగా నష్టపోయిన బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, అవినీతికి తావులేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, రైతులు పండించిన ధాన్యం కొనుగోలు, కొత్త రేషన్ కార్డుల జారీ, త్వరలో కొత్త సామాజిక భద్రత పింఛన్ల మంజూరు వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎంపీ జి. నగేష్ మాట్లాడుతూ, భైంసా పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత పట్టణ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి భైంసాను అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు మంత్రి గృహ పట్టాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, రాథోడ్ రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ దత్తాత్రి, వైస్ చైర్‌పర్సన్ కుతిజ సిద్ధిక్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో మహమ్మారిని తరిమికొట్టాలి: సిహెచ్‌ఓ ఖాసిం అబ్బాస్

తానూర్:జూన్28(తెలంగాణ పత్రిక)

తానూర్ మండలం లోని వివిధ గ్రామాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ముమ్మరం గా ప్రారంభమైంది.మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సిహెచ్‌ఓ, ఖాసిం అబ్బాస్, సర్పంచ్ సుగంధ, ఉప సర్పంచ్ ఫారుక్, ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. పోలియో లాంటి ప్రమాదకర వ్యాధుల నుంచి చిన్నారులకు రక్షించేందుకు ఈ కార్యక్రమం కీలకమన్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు



పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని వారి తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో



వైద్య ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,జూన్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలు, మొబైల్ బృందాల సేవలను సద్వినియోగం చేసుకొని అర్హులైన చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ, మున్సిపల్ ఛైర్పర్సన్ ఉమారాణి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంధకారంలో రైల్వే కాలనీలోని 150 కుటుంబాలు


SAI DURGA RAILWAY COLONY WELFARE ASSOCIATION

Joint Secretary

Treasurer
S.D. VIJAY MARY
LLB, LLM

Executive Members
D RAJKUMAR
K RAMESH
S LAXMIBAI
P RAMYA
ANDREW MARTIN
P SAIRAM
R HARIKA
B ARJUN
S DEVA PRAKSH
R SRINUVAS
N SATISH

Subject: Request for regular police patrolling in Medchal Railway Colony, Ward No. 10

Respected Sir/Madam,

We, the residents of Medchal Railway Colony, Ward No. 10, wish to bring to your kind notice the increasing law and order concerns in our locality.


Thanking you.

Yours faithfully,

President /General Secretary
Sai Durga Medchal Railway Colony Association
Ward No. 10, Medchal

Sub-Inspector of Police
Medchal Police Station
Cyberabad Commissionerate





**- వీధి దీపాల్లేక కాలనీవాసుల నరకయాతన**
**- చీకట్లను ఆసరాగా చేసుకుని రెచ్చిపోతున్న దొంగలు, అసాంఘిక శక్తులు**
**- పట్టించుకోని అధికారులు**
**- పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందన శూన్యం! : విజయమేరీ, అడ్వకేట్**

**జూన్ 28 తెలంగాణ పత్రిక :.**

అభివృద్ధి మాట ఎలా ఉన్నా, కనీస అవసరమైన వీధి దీపాలు లేక ఓ కాలనీ మొత్తం చీకట్లలో మగ్గిపోతోంది. జీహెచ్ఎంసీ డివిజన్ నెంబర్ 297 పరిధిలోని రైల్వే కాలనీ గత కొన్నేళ్లుగా అంధకారంలో కొట్టుమిట్టాడుతోంది. సుమారు 150 కుటుంబాలు నివసిస్తున్న ఈ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా కనీసం ఒక్క వీధి లైటు కూడా సరిగ్గా వెలగడం లేదు. దీంతో రాత్రి అయిందంటే చాలు కాలనీవాసులు గుండెల్లో బెదురుతో కాలం వెళ్లదీస్తున్నారు.

**-చీకటిని ఆసరాగా చేసుకుని దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు :**

కాలనీలో వీధి దీపాలు లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని దొంగలు, అసాంఘిక శక్తులు రెచ్చిపోతున్నారు. వరుస దొంగతనాలతో స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో కనీసం నడవడానికి కూడా వీల్లేని పరిస్థితి నెలకొందని, చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు కనీస సౌకర్యాలు లేకపోవడంతో పాముల భయం ఒకపక్క, మద్యం ప్రియుల విచ్చలవిడితనం ఇంకోపక్క కాలనీవాసుల నిద్రను దూరం చేస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ మద్యం సేవించి స్థానికులను ఇబ్బంది పెట్టడంతోపాటు, స్థానిక 'అలేఖ్య వెంచర్' లో విచ్చలవిడిగా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు.

**-డిప్యూటీ కమిషనర్ గారూ.. ఇకనైనా స్పందించండి :**

ఈ తీవ్రమైన సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని కాలనీ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మేడ్చల్ సర్కిల్ కార్యాలయ ఉన్నతాధికారులు, డిప్యూటీ కమిషనర్ వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, కాలనీలో కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, అలాగే రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచి తమకు దొంగల భయం, అసాంఘిక శక్తుల వేధింపుల నుండి కాపాడాలని కాలనీ ప్రజలు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

**-పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందన శూన్యం! : విజయమేరీ, అడ్వకేట్**

కాలనీలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై గతంలోనే మేడ్చల్ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాం. అయినప్పటికీ ఇప్పటివరకు కనీసం ఏ ఒక్క అధికారి కూడా ఇటువైపు వచ్చి పరిశీలించలేదు, ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

## "కామారెడ్డి జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించిన రాష్ట్ర ప్రత్యేక అధికారి డా. వెంకటరమణ

**-చిన్నారులందరికీ 100 శాతం పోలియో చుక్కలు వేయాలి**

**కామారెడ్డి, జూన్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా నిధి)**

జాతీయ పల్స్ పోలియో ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రత్యేక అధికారి, జాయింట్ డైరెక్టర్ డా. వెంకటరమణ ఆదివారం కామారెడ్డి జిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా బికనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పల్స్ పోలియో బూత్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం చిన్నారికి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. వెంకటరమణ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో పోలియో చుక్కలకు అర్హులైన ఐదేళ్లలోపు మొత్తం 1,03,678 మంది చిన్నారులు ఉన్నారని, వారందరికీ 100 శాతం పల్స్ పోలియో చుక్కలు వేయడం ఆరోగ్య శాఖ మనందరి ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకుండా ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఎం.పీ.హెచ్.ఏలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. జె.వెంకటి మాట్లాడుతూ జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయాలని అలాగే రెండవ, మూడవ రోజు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీకార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సందర్శన చేసి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఎవరైనా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోయారా అని ఆరా తీసి ఎవరైనా ఐదు సంవత్సరాల లోపు పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోకుండా ఉంటే పోలియో రెండు చుక్కలు వేసి అనంతరం ప్రతి ఇంటికి ఎక్స్ , పి ,మార్క్ తప్పకుండా వేయాలని ఆదేశించారు. అలాగే ఇటుక బట్టీలు, ఫ్యాక్టరీలు, మైగ్రేషన్ ప్రజలు, ప్రాజెక్టులు లాంటి ప్రత్యేక ప్రాంతాలను సందర్శించి అక్కడ ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నారా లేరా కనుగొని ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయాల్సిందిగా ఆదేశించారు. మరియు పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రోహిత్ కుమార్, చలపతి,వైద్య అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మౌంట్ కియా గర్ శిఖరాన్ని అధిరోహించిన విస్లావత్ బన్ని

**కామారెడ్డి ,జూన్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

లడఖ్‌లోని చాంగ్థాంగ్ పీఠభూమిలో ఉన్న ప్రసిద్ధ 'మౌంట్ కియాగర్ రీ' (6,100 మీటర్లు) శిఖరాన్ని ప్రముఖ పర్వతారోహకుడు విశ్లావత్ బన్నీ విజయవంతంగా అధిరోహించారు. మైనస్ డిగ్రీల చలిని, అత్యంత కఠినమైన వాతావరణ పరిస్థితులను తట్టుకుంటూ ఆయన సాధించిన ఈ అద్భుత సాహసయాత్ర పర్వతారోహణ రంగంలో సరికొత్త మైలురాయిగా నిలిచింది. ఈ అసాధారణ ప్రయాణంలో తన ఎదుగుదలకు వెన్నుదన్నుగా నిలిచిన శ్రీ తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి పట్ల గల గౌరవాన్ని, కృతజ్ఞతను చాటుతూ బన్నీ శిఖరాగ్రాన ప్రత్యేక పతాకాన్ని ఎగరవేశారు. నిజమైన నాయకత్వం కేవలం తన లక్ష్యాలను చేరుకోవడమే కాదు, మరెందరో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా స్ఫూర్తినిస్తుందని నిరూపిస్తూ మంచు పర్వతంపై ఈ జెండాను రెపరెపలాడించారు. మంచు పర్వతాల ఎత్తుల నుంచి కృతజ్ఞత హృదయాల వరకు సాగిన బన్నీ అంకితభావం, ధైర్యసాహసాలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం. గొప్ప విజయాన్ని సాధించిన విశ్లావత్ బన్నీకి హృదయపూర్వక అభినందనలు.



# పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**-వెల్దుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే**

**వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 28 (తెలంగాణ పత్రిక):**

వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి తల్లిదండ్రులు ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పోలియో చుక్కలు అత్యంత అవసరమని, ఒక్క చిన్నారినీ ఈ కార్యక్రమానికి దూరం చేయకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల వైద్యాధికారి డాక్టర్ శిరీష డాక్టర్ సౌజన్య మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు



## ఇల్లంతకుంటలో పల్స్ పోలియో ప్రారంభించిన సర్పంచ్ ఎం. రాజు

**ఇల్లంతకుంట జూన్ 28 తెలంగాణ పత్రిక**



ఇల్లంతకుంట మండల కేంద్రంలో మంగళవారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఎం. రాజు ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం, బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను ఆయన సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయిస్తేనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. గ్రామంలో 5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని, అందుకు ప్రతి కుటుంబం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి సుశీల, మామిడి శ్రీనివాస్, చేరాల వంశీకృష్ణ, అంతటి శ్రీకాంత్ గౌడ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తీగల పుష్పలత, నాయకులు కొట్టె వెంకన్న, ఆకుల చంద్రయ్య, కునబోయిన దేవయ్య, మామిడి రజినీకాంత్, ఎర్రోజు రవితేజ, హెచ్ఈఓ వెంకటరమణ, ఏఎన్ఎం స్వప్న, ఆశా వర్కర్లు లక్ష్మీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## "వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉదయ ఆస్తమాన సేవ"




**కామారెడ్డి ,జూన్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశానుసారం వాసవి క్లబ్ కామారెడ్డి గ్రేటర్ వారు ఉగ్రవాయిలో కల ప్రేమ సాయి మందిర ఆవరణలో సభ్యులందరూ సతీ సమేతంగా వచ్చి గోపూజ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు తదనంతరం మందిరం ఆవరణలో చెట్లకు ట్రీ గాడ్స్ పెట్టడం జరిగింది, నూతన సభ్యత్వం , ప్రమాదవ సమయంలో హెల్ప్ లైన్ నెంబర్ లిస్టు మున్నగు పది కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథి అకిరాల శ్రీనివాస్ వైస్ గవర్నర్ భాశెట్టి నాగేశ్వర్, రీజన్ చైర్మన్ మోటూరు శ్రీకాంత్, జోన్ చైర్మన్ శ్రీధర్, అధ్యక్షుడు చింతగాని శ్రీనివాస్, కార్యదర్శి సునీల్, కోశాధికారి శ్రీనివాస్ మరియు మాజీ కార్యకర్తలు పబ్బ జగన్నాథం , చీల భాస్కర్, బోడ్ల వేణుగోపాల్, గంజి సతీష్, మేడం శ్రీనివాస్, దోమకొండ శ్రీనివాస్, ఎర్రం శ్రీనివాస్ , వాసవి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో 5 మండలాలకు కొత్త తాసిల్దార్ భవనాలు మంజూరు

**కామారెడ్డి ,జూన్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



తెలంగాణ ప్రభుత్వం కామారెడ్డి జిల్లాలోని దోమకొండ ,పిట్లం, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, మద్నూర్ మండలాలకు కొత్త తహసిల్దార్ కార్యాలయ భవనాలు మంజూరు చేసింది. ఒక్కో భవన నిర్మాణానికి రెండు కోట్ల 25 లక్షలు చొప్పున నిధులు కేటాయించింది. అద్దె శిథిల భవనాల్లో కొనసాగుతున్న కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించనున్నారు.
మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డ్ లో పోలియో వేయిస్తున్న

## బహుజన విద్యార్థి మోర్చా జిల్లా కార్యదర్శిపెరుమండ్ల బుల్లెట్ చక్రవర్తి

**కామారెడ్డి ,జూన్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లా పోలియో కేంద్రంలోని పాలియమైలిటీస్ అనేది ఒక వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి అనేది పిల్లలపై ప్రభావితం చూపుతుంది బహుజన విద్యార్థి మోర్చా జిల్లా కార్యదర్శి పెరుమండ్ల బుల్లెట్ చక్రవర్తి అన్నారు అంతేకాకుండా 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలందరూ పోలియో చుక్కలు వేయించుకోవాలి కేంద్ర ప్రభుత్వం ఎంతో డబ్బును ఖర్చుపెట్టి చేస్తున్నటువంటి మంచి కార్యక్రమం దీనిని చిన్నపిల్లలు తప్పనిసరిగా వేయించుకోవాలిఅన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు తరతరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలి

**-వడ్ల సాయి కృష్ణ బహుజన కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి**

కామారెడ్డి ,జూన్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బహుజన లెఫ్ట్ పార్టీపార్టీ (బహుజన కమ్యూనిస్టు) బి ఎల్ పికామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాల్లో దశాబ్దాలుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వేలాది నిరుపేద కుటుంబాలకు వెంటనే ఇంటి స్థల పట్టాలు మంజూరు చేసి, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) కామారెడ్డి జిల్లా కమిటీ కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.కామారెడ్డి జిల్లా లోని అనేక ప్రాంతాల్లో కూలి పనులు, అసంఘటిత రంగ ఉపాధులపై ఆధారపడి జీవిస్తున్న పేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని అత్యంత దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారు. వర్షాకాలంలో గుడిసెలు కూలిపోవడం, వేసవిలో తీవ్రమైన ఎండ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి కనీస సౌకర్యాల లేమితో వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సొంత ఇల్లు లేకపోవడం వల్ల వారి జీవితం అభద్రతలో కొనసాగుతోంది. ప్రభుత్వ భూముల్లో ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్న ఈ నిరుపేద కుటుంబాలను ఆక్రమణదారులుగా చూడకుండా, వారి జీవన వాస్తవాలను గుర్తించి చట్టబద్ధమైన ఇంటి స్థల పట్టాలు ఇవ్వాలి. పేదలను బలవంతంగా ఖాళీ చేయించడం కాకుండా, గృహ హక్కును పరిరక్షిస్తూ శాశ్వత పరిష్కారం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిజమైన లబ్ధిదారులకు చేరాలంటే, ముందుగా జిల్లా వ్యాప్తంగా సమగ్ర సర్వే నిర్వహించి ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న అర్హులైన పేద కుటుంబాలను గుర్తించాలి. వారికి ఉచితంగా ఇంటి స్థల పట్టాలు మంజూరు చేసి, వెంటనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలి. ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదు. అది ఒక కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవం, మహిళలకు రక్షణ, పిల్లల భవిష్యత్తుకు పునాది. భారత రాజ్యాంగం నిర్దేశించిన సామాజిక న్యాయం, సమానత్వం, సంక్షేమ రాజ్య లక్ష్యాలను సాకారం చేయడంలో గృహ హక్కు అత్యంత కీలకమైనది.



బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) BLP తెలంగాణ జిల్లా కమిటీ డిమాండ్లు: ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న అర్హులైన పేదలందరికీ వెంటనే ఇంటి స్థల పట్టాలు మంజూరు చేయాలి. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలి. పేదలను బలవంతంగా ఖాళీ చేయకుండా వారి గృహ హక్కును చట్టబద్ధంగా రక్షించాలి. కాలనీలలో తాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలి. పారదర్శకంగా సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం చేయాలి. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యురాలు గంగమని, బహుజన లెఫ్ట్ మహిళా సంఘం కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న, బి డి ఎస్ ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చౌకి ప్రసాద్, కామారెడ్డి జిల్లా నాయకుడు గురుమూర్తి లు పాల్గొన్నారు.పత్రికా ప్రకటన అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలి

**-వడ్ల సాయి కృష్ణ**

బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బి ఎల్ పికామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాల్లో దశాబ్దాలుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వేలాది నిరుపేద కుటుంబాలకు వెంటనే ఇంటి స్థల పట్టాలు మంజూరు చేసి, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) కామారెడ్డి జిల్లా కమిటీ కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. కామారెడ్డి జిల్లా లోని అనేక ప్రాంతాల్లో కూలి పనులు, అసంఘటిత రంగ ఉపాధులపై ఆధారపడి జీవిస్తున్న పేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని అత్యంత దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారు. వర్షాకాలంలో గుడిసెలు కూలిపోవడం, వేసవిలో తీవ్రమైన ఎండ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి కనీస సౌకర్యాల లేమితో వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సొంత ఇల్లు లేకపోవడం వల్ల వారి జీవితం అభద్రతలో కొనసాగుతోంది. ప్రభుత్వ భూముల్లో ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్న ఈ నిరుపేద కుటుంబాలను ఆక్రమణదారులుగా చూడకుండా, వారి జీవన వాస్తవాలను గుర్తించి చట్టబద్ధమైన ఇంటి స్థల పట్టాలు ఇవ్వాలి. పేదలను బలవంతంగా ఖాళీ చేయించడం కాకుండా, గృహ హక్కును పరిరక్షిస్తూ శాశ్వత పరిష్కారం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిజమైన లబ్ధిదారులకు చేరాలంటే, ముందుగా జిల్లా వ్యాప్తంగా సమగ్ర సర్వే నిర్వహించి ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న అర్హులైన పేద కుటుంబాలను గుర్తించాలి. వారికి ఉచితంగా ఇంటి స్థల పట్టాలు మంజూరు చేసి, వెంటనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలి. ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదు. అది ఒక కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవం, మహిళలకు రక్షణ, పిల్లల భవిష్యత్తుకు పునాది. భారత రాజ్యాంగం నిర్దేశించిన సామాజిక న్యాయం, సమానత్వం, సంక్షేమ రాజ్య లక్ష్యాలను సాకారం చేయడంలో గృహ హక్కు అత్యంత కీలకమైనది. బహుజన లెఫ్ట్ పార్టీ బహుజన కమ్యూనిస్టు తెలంగాణ జిల్లా కమిటీ డిమాండ్లు ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న అర్హులైన పేదలందరికీ వెంటనే ఇంటి స్థల పట్టాలు మంజూరు చేయాలి. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలి. పేదలను బలవంతంగా ఖాళీ చేయకుండా వారి గృహ హక్కును చట్టబద్ధంగా రక్షించాలి. కాలనీలలో తాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలి. పారదర్శకంగా సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం చేయాలి. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యురాలు గంగమని, బహుజన లెఫ్ట్ మహిళా సంఘం కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న, బి డి ఎస్ ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చౌకి ప్రసాద్, కామారెడ్డి జిల్లా నాయకుడు గురుమూర్తి లు పాల్గొన్నారు.

# దోమకొండలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్



కామారెడ్డి, జూన్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ఐరన్ నరసయ్య మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఐదు సంవత్సరాలు లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని వారు పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు ఆసుపత్రి సిబ్బంది ఏఎన్ఎం ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# చండూరులో పోలియో చుక్కలు



చండూరు తెలంగాణ పత్రిక జూన్ 28

చండూరు మున్సిపాలిటీ లోని ఏడవ వార్డులో పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏడవ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మా వెంకన్న,మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని నిర్మించడంలో మనమందరం భాగస్వాములు కావడంలో ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని వార్డులోని ప్రతి ఇంటికి తిరిగి పిల్లల ఆరోగ్యం మన అందరి బాధ్యత అని గుర్తు చేస్తూ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న , కో ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, మోగుదాల సత్తెమ్మ, ఖలీల్, షరీఫ్, మోగుదాల వెంకన్న, స్థానిక ౹ాంజ డాక్టర్ మాస రాజు, ూచీవీ సౌజన్య, ఆశ వర్కర్ జ్యోతి, చేనగాని కిరణ్, మోబిన్ పాషా, ఫిరోజ్, రఫీ, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

# చుక్కల మందుకు చక్కని స్పందన



ముధోల్:28జూన్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో పల్స్ పోలియో చుక్కల మందుకు చిన్నారుల నుండి చక్కని స్పందన లభించింది. 0 నుండి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని అందుకు మండల కేంద్రంలోని ఆదివారం కొత్త బస్టాండ్, ప్రభుత్వ పాఠశాలలు, ప్రధాన కూడళ్ల వద్ద పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. పల్స్ పోలియో సాయంత్రం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ

**-11వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు**

**-పూర్ణకుంభంతో ఘన స్వాగతం**

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 28 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ 11వ వార్షికోత్సవ వేడుకలకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి దామోదర రాజన ర్సింహ శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి



అమ్మవారి ఆశీర్వాదం తీసుకుని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న గౌడ సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రధాన



కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ నరేందర్ రెడ్డి రాష్ట్ర ఫిషర్ మెన్ కార్యదర్శి తలారి మల్లేశం మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ అధికారు లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దమ్మపేటలో పల్స్ పోలియో చుక్కలను చిన్నారులకు వేసిన సర్పంచ్ రమాదేవి

తెలంగాణ పత్రిక దమ్మపేట, జూన్ 28

దమ్మపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బంజారా కాలనీ, మార్కెట్ యార్డు తదితర పల్స్ పోలియో కేంద్రాలలో ఆదివారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ



సందర్భంగా మాట్లాడుతూ పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఐదు సంవత్సరాల లోపు వయసున్న పిల్లలందరికీ తల్లిదండ్రులు శ్రద్ధ చూపి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. అశ్రద్ధ వహిస్తే పోలియో వైరస్ వలన నాడీ వ్యవస్థను, వెన్నెముక నరాలను దెబ్బతీయడం ద్వారా పక్షవాతం మరియు అంగవైకల్యం కలుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎన్.ఎం లు, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండలో సూర్య కంటి ఆసుపత్రి ఉచిత కంటి వైద్య శిబిరం

**-200 మందికి ఉచితంగా కంటి పరీక్షలు.. అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్లు**

చంద్రుగొండ, జూన్ 28 తెలంగాణ పత్రిక):

చంద్రుగొండ మండలంలోని పంచాయతీలో సూర్య కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు 200 మంది ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో కంటి శుక్లాలు (క్యాటరాక్ట్) ఉన్న వారిని గుర్తించి, ఆపరేషన్ అవసరమైన వారికి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని స్వచ్ఛంద సంస్థ బాధ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాతి శ్రీనివాసరావు పాల్గొని స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలను అభినందించారు. చంద్రుగొండ గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, గానుగపాడు సొసైటీ వైస్ చైర్మన్ భూపతి ధనలక్ష్మి పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు.



గామీణ ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పలువురు పేర్కొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాద్

సోమవారం
జూన్ 29 2026
కరీంనగర్



# ఐకెపి సిబ్బంది క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం నీరు గారు తోంది

కామారెడ్డి , జూన్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, స్వయం సమృద్ధి దిశగా నడిపించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాల ద్వారా స్వయం సహాయక సంఘాలకు అండగా నిలుస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం, ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పిస్తూ, వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందించాల్సిన ఐకేపీ అధికారులు గ్రామాలకు వచ్చినా, కేవలం చావిడి లేదా గ్రామపంచాయతీ కార్యాలయం వద్దే కాలక్షేపం చేసి వెళ్లిపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో సభ్యులకు సరైన అవగాహన లేక దీర్ఘకాలిక రుణభారం పెరుగుతోందని మహిళలు వాపోతున్నారు. ప్రతి ఏడాది మార్చి నెలలో లక్ష్యాల సాధన పేరుతో హడావుడి చేసే ఐకేపీ, బ్యాంకు అధికారులు ఆ తర్వాత సంఘాల పరిస్థితిని పట్టించుకోకపోవడంతో సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల కంటే చెల్లించే వడ్డీ, జరిమానాలే అధికంగా మారుతున్నాయని మహిళా సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదనుగా భావించిన కొందరు సీసీలు మహిళ సంఘాల పేర్లు శ్రీనిధి రుణాలను దుర్వినియోగం చేస్తూ సభ్యులకు తెలియకుండా నిధులు కాజేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి సీసీలు వివోఏలు ఇస్తారాజ్యం గా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలోని నాగిరెడ్డిపేట దోమకొండ మండలాల్లోని పలు గ్రామాలలో మహిళా సంఘం సభ్యులు శ్రీనిధి ద్వారా తీసుకున్న రుణాన్ని పూర్తిగా చెల్లించినప్పటికీ సంబంధిత వివో ఏ సమతాన్ని తన అవసరాలకు వినియోగించినట్లు ఆరోపణలు ఉన్నాయి నేను మొత్తం రుణం చెల్లించాను అని సభ్యురాలు చెప్పిన ఎప్పుడు చెల్లించావు రసీదు ఉందా అని అధికారులు ఎదుర్ ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది తర్వాత రసూల్ ఇస్తానన్నారు అని అనుసమానం చెప్పడంతో అధికారులు ఆశ్చర్యానికి గురవుతున్న రూ మహిళా సభ్యులు గ్రూప్ రుణం తీసుకోకపోయినా ప్రతి నెల రోజు మాత్రం క్రమం తప్పకుండా చెల్లిస్తోంది గ్రూప్లోని మిగతా సభ్యులు ఋణం చెల్లించకపోవడంతో ఆమె వ్యక్తిగత బ్యాంకు ఖాతాను ఓల్డ్ లో పెట్టడమే కాకుండా నెలకు 2000 నుంచి 5వేల వరకు డబ్బులు ఖాతా నుండి మినాయిస్తున్నట్లు తెలిసింది ఈ విషయం తెలుసుకున్న సభ్యురాళ్ళు బ్యాంకుల అధికారులను సంప్రదించగా మీరు ఉన్న గ్రూప్ రుణం బకాయిల కారణంగానే చర్యలు తీసుకున్నాం అని వారు విదిరించినట్లు సమాచారం తాను రుణం తీసుకోలేదని కేవలం ఫస్టు మాత్రమే తీసుకున్నానని ఆమె తెలిపిన ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది పరిశీలించగా నిలనెలా డబ్బులు నిలయించినట్లు కనిపించగా ఐదేళ్లుగా కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందని తెలిసి పోలీసులకు ఫిర్యాదు చేస్తానని బాధితురాలు హెచ్చరించింది ఇక గ్రామాల్లో నచ్చిన సభ్యులను ఎంపిక చేసి రుణాలు సక్రమంగా చెల్లించని గ్రూపుల నుండి తొలగించి కొత్త గ్రూపుల్లో చేస్తున్నారని ఆరోపణలు కూడా అధికారులపై వినిపిస్తున్నాయి.

# పిల్లల బంగారు భవిత కోసం ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేయించాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-మరో రెండు రోజుల పాటు ఇంటింటికి వెళ్లి పోలియో వ్యాక్సిన్ పంపిణీ

-సిరిసిల్ల సుందరయ్య నగర్ అర్బన్ పీహెచ్‌సీలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కలెక్టర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 28, తెలంగాణ పత్రిక





పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని సుందరయ్య నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో వ్యాక్సిన్ చుక్కలు వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. భారతదేశం పోలియో రహిత దేశంగా కొనసాగుతున్నప్పటికీ, భవిష్యత్తులో కూడా ఈ వ్యాధి బారిన పడకుండా చిన్నారులకు వ్యాక్సిన్ ఎంతో రక్షణ కల్పిస్తుందని తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఐదేళ్లలోపు చిన్నారులు 41,147 మంది ఉన్నారని, వారికి వ్యాక్సిన్ అందించేందుకు జిల్లా వ్యాప్తంగా 393 పోలియో బూత్‌లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు విద్యాశాఖ, జిల్లా సంక్షేమ శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని రద్దీ ప్రాంతాల్లో కూడా పోలియో చుక్కలు అందుబాటులో ఉంచామని, మరో రెండు రోజుల పాటు వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి వ్యాక్సిన్ పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకాను ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు వేయించి వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు.ఆరోగ్యంగా ఉన్న పిల్లలు విద్య, క్రీడా రంగాల్లో రాణించగలరని, వారి బంగారు భవిష్యత్తుకు పోలియో వ్యాక్సిన్ కీలకమని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, డీఎంహెచ్ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగేంద్ర బాబు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి

-జూలై 1న కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 28, తెలంగాణ పత్రిక



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ఉపాధి కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 1న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్‌లో గల కామ్రేడ్ అమృత్‌లాల్ శుక్లా కార్మిక భవన్‌లో సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ముఖ్య నాయకుల సమావేశం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామంచ అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికులు, రైతులు, ఉపాధి కూలీలు, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జాతీయ, రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.కార్మిక హక్కులను దెబ్బతీసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, విద్యుత్ సవరణ చట్టం పేరుతో రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే విధానాన్ని విరమించుకోవాలని కోరారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, సంవత్సరానికి 200 రోజుల ఉపాధి కల్పించి రోజుకు రూ.600 కూలి అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి పేరు మార్చి వి.బి.జీ రాంజీ పేరుతో అమలు చేయడం ద్వారా పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలని అన్నారు.అలాగే విద్యుత్ డిస్కంల పేరుతో వినియోగదారులపై అదనపు భారాలు మోపడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న జూలై 1 కలెక్టరేట్ ధర్నాలో జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి ఉపాధి హామీ కూలీలు, కార్మికులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్, ఎలిగేటి రాజశేఖర్, గీస బిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కుడుకల గిరిబాబు, మునిగె మాధురి తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న...ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 28:(తెలంగాణ ప్రతినిధి):-





నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఆలయాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం భక్తులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలతో ఆప్యాయంగా మమేకమై వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికత మన సంస్కృతికి మూలాధారం. దేవాలయాలు సమాజంలో ఐక్యత సత్సంకల్పం, సేవాభావాన్ని పెంపొందించే పవిత్ర కేంద్రాలు. ప్రతి ఒక్కరూ ధార్మిక విలువలను ఆచరిస్తూ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహాన్ని తనిఖీచేసిన ఎంపీవో




ముథోల్:28జూన్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముథోల్ లోని మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహాన్ని ఎంపీవో శివకుమార్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. వంట గదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. టాయిలెట్స్, హాస్టల్ పరిసరాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా శానిటైజర్ చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు వర్షాకాలం చేతులను శుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రం కాపాడుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు హాజరు పట్టికను పరిశీలించారు. ఈయన వెంట గ్రామ పంచాయతీ ఈవో అన్వర్ అలీ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు చుక్కల మందు తప్పనిసరి

-సర్పంచ్ కాలేవార్ రుచిత- దిగంబర్




ముథోల్:28జూన్(తెలంగాణ పత్రిక)

ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో వేయించాలని విట్టోలి సర్పంచ్ కాలేవార్ రుచిత- దిగంబర్ అన్నారు. ఆదివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ కాలేవార్ రుచిత- దిగంబర్ ప్రారంభించారు. పిల్లలకు చుక్కల మందును వేసి ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. నిండు జీవితానికి చుక్కల మందు ఎంతో ముఖ్యమని అన్నారు. పిల్లలకు పోలియో చుక్కల మందు వేసి భవిష్యత్తులో బంగారు బాటలు వేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివరాజ్, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఊరుకొండపేటకు సీఎం రేవంత్ రెడ్డి రాక..! ప్రజల్లో భారీ ఉత్సాహం



ఊర్కొండ జూన్ 28 (తెలంగాణ పత్రిక)

నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేటకు తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. జూలై 4వ తేదీన ఊర్కొండపేటలో ప్రసిద్ధి గాంచిన శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకోవడానికి సీఎం రానున్నారు.పాలమూరు ప్రాంతానికి చెందిన సీఎం రేవంత్ రెడ్డి తమ సొంత గడ్డ అయిన ఊరుకొండ మండలాన్ని సందర్శించనున్నారని సమాచారం అందడంతో స్థానిక ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ పర్యటన సందర్భంగా మండల అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారంపై సీఎం దృష్టి సారించే అవకాశం ఉందని స్థానిక నాయకులు భావిస్తున్నారు. ముఖ్యమంత్రి రాకతో ఊరుకొండ మండలానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, నిధులు మంజూరు కావచ్చునే ఆశాభావం ప్రజల్లో వ్యక్తమవుతోంది.సీఎం రాకతో ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# పీవీకి.. నివాళులర్పించిన మంత్రి జూపల్లి



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 28 (తెలంగాణ పత్రిక)

నిర్మల్ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 105వ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని పీవీ విగ్రహానికి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పీవీ నరసింహారావు కేవలం తెలంగాణకే కాకుండా యావత్ భారతదేశానికి మార్గదర్శకులని అన్నారు. దేశం అత్యంత క్లిష్టమైన ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి, ధైర్యవంతమైన నిర్ణయాలతో భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపించారని పేర్కొన్నారు. నేడు ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్ ఎదగడానికి పీవీ వేసిన సంస్కరణల పునాదులు ఎంతో కీలకమైనవని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు వెడ్మ బొజ్జు, నారాయణ రావు పాటిల్, శ్రీహరి రావు, అప్పాల గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి 12వ వార్షికోత్సవం

-కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యేలు

-నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన



మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 28:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలం దుబ్బ తండ గ్రామపంచాయతీలో వెంకటేశ్వర స్వామి 12వ వార్షికోత్సవ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, మరియు తిప్పన విజయసింహారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులను కలిసి వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనావత్ చిట్టిబాబు నాయక్, బాలు నాయక్, శ్రీరామ్ బాబు, జటావత్ వినోద్ నాయక్, లక్ష్మణ్, రాంబాబు, నాగు, ఈగన్, రవి, రంగా, దేవా మరియు ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఊర్కొండ మండలానికి రూ.79.36 కోట్లు మంజూరు

-ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కృషితో నిధులు మంజూరు

ఊర్కొండ జూన్ 28 (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలానికి స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కృషితో మండలానికి ఏకంగా రూ.79.36 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి అన్నారు.మాధారం నుండి మార్చాల వరకు వయా జీడీపల్లి, కురుమిద్ద గుండా డబుల్ రోడ్డు కోసం నిధులు రూ.35.63 కోట్లు మంజూరు చేశారని అలాగే ఊర్కొండ నుండి యంగంపల్లి కాటన్ మిల్లు వరకు వయా ఊర్కొండపేట, జకినాలపల్లి, ఇప్పపహాడ్, రాచుర్, యంగంపల్లి,కాటన్ ల్లు వరకు డబుల్ రోడ్డు కోసం రూ 43.73 కోట్లు నిధులు మంజూరు చేశారని తెలియజేశారు.నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకి మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ నిధుల మంజూరుపై మండల ప్రజలు ఎమ్మెల్యేను అభివృద్ధి ప్రధాత అని కొనియాడారు.

# హై రిస్క్ ప్రాంతాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి

-పోలియో చుక్కల పంపిణీ, వ్యాక్సిన్ నిల్వలు, రికార్డుల నిర్వహణపై తనిఖీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 28, తెలంగాణ పత్రిక

జిల్లాలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ సంపత్, జిల్లా డేటా మేనేజర్ కార్తీక్‌లతో కలిసి ఆదివారం జిల్లాలోని హై రిస్క్ ప్రాంతాలు, గుడిసెలు, ఇటుక బట్టీలు, వలస కార్మికులు నివసించే ప్రాంతాలు, తాత్కాలిక నివాస ప్రాంతాల్లో పల్స్ పోలియో కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా పోలియో బూత్‌ల వద్ద చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్న విధానాన్ని పరిశీలించారు. బూత్‌లలో అందుబాటులో ఉన్న వ్యాక్సిన్ నిల్వలు, కోల్డ్ చైన్ నిర్వహణ, వ్యాక్సిన్ క్యారియర్లు, మార్కింగ్ విధానం, ట్యాలీ షీట్లు,



నమోదు రిజిస్టర్లు, ఇతర రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం చంద్రంపేట, రాజీవ్ నగర్ పరిసర ప్రాంతాల్లోని కుటుంబాలతో మాట్లాడి పల్స్ పోలియో ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ 15 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు.జిల్లాలో వైద్య బృందాలు విస్తృతంగా



పనిచేస్తున్నాయని, పోలియో చుక్కలు అందని చిన్నారులను గుర్తించి, తదుపరి రోజు నిర్వహించే ఇంటింటి కార్యక్రమంలో తప్పనిసరిగా కవర్ చేస్తున్నామని డీఎంహెచ్‌వో తెలిపారు. ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# పది సంవత్సరాలు పాలించిన పాలకులు బాసర క్షేత్రాన్ని పట్టించుకోలేదు

-నిధులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే...

-700 కోట్ల నిధులు కేటాయించి, 28 ప్యాకేజ్ పూర్తి చేస్తే 50,వేల ఎకరాలకు సాగునీరు

-నిధులు ఇవ్వాలని మంత్రి జూపల్లి ని కోరిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి బాసర జూన్ 28 (తెలంగాణ పత్రిక)

గత పది సంవత్సరాల పాలనలో నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకబడిందని పదేపదే అసెంబ్లీలో తాను ప్రస్తావించడం జరిగిందని, బాసర క్షేత్రం పై పలుమార్లు మాట్లాడడం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర అమ్మవారి ఆలయానికి 350 కోట్లు కేటాయించి, పనులు ప్రారంభించినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. బైంసాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కి మంత్రి జూపల్లి కృష్ణారావు రావడంతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం, అప్పటి పాలకులు బాసరను విస్మరించారని 50 కోట్లు అప్పట్లో కేటాయించి, పనులు చేయలేదన్నారు. ముధోల్ నియోజకవర్గం అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చారని ఇది మా ప్రభుత్వం అన్నారు. రాజశేఖర్ రెడ్డి కలలుగన్న 28 ప్యాకేజీ పూర్తి చేస్తే



ముధోల్ నియోజకవర్గం లో 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, 700 కోట్లు కేటాయించి ప్యాకేజీ పనులు పూర్తి చేయాల్సిందిగా కోరారు. అప్పటి ప్రభుత్వం పాలకులు బైంసాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తికాకముందే ప్రారంభించారని, సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడంతో డ్రైనేజీ రోడ్ల నిర్మాణానికి నిధులు ఇచ్చి పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చామన్నారు.

# ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి.. ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 28:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డుల్లో ఆదివారం రోజు నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో అలాగే దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలియో వ్యాధి నిర్మూలనలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమైందని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చిన్నారుల



ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని అభినందించారు. ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని పోలియో నిర్మూలన లక్ష్య సాధనకు ప్రజలంతా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చోరీ కేసును ఛేదించిన బోయిన్‌పల్లి పోలీసులు..నిందితుడి అరెస్ట్

-చోరీ సొత్తు స్వాధీనం.. నిందితుడిపై గతంలో 6 కేసులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 28, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో జరిగిన ఇంటి చోరీ కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.ఈ నెల 25వ తేదీన మల్కాపూర్ గ్రామానికి చెందిన కోరెపు పెద్దులు కుటుంబ సభ్యులతో కలిసి వివాహ వేడుకకు వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఇంటి తలుపు గడియను తొలగించి లోపలికి ప్రవేశించాడు. ఇంట్లో ఉన్న సుమారు 3 గ్రాముల బంగారు పుస్తెలు, రూ.10 వేల నగదు, రెడ్‌మీ మొబైల్ ఫోన్‌ను అపహరించాడు. చోరీకి గురైన మొత్తం ఆస్తి విలువ





సుమారు రూ.35 వేలుగా పోలీసులు తెలిపారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బోయిన్‌పల్లి పోలీసులు సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో దర్యాప్తు చేపట్టి సార్వారెడ్డిపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ కొత్తూరి మధు (21)ను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించగా, అతని వద్ద నుంచి చోరీకి గురైన 3 గ్రాముల బంగారు పుస్తెలు, రెడ్‌మీ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. చోరీ చేసిన నగదును ఇప్పటికే ఖర్చు చేసినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడు కొత్తూరి మధుపై గతంలో మొత్తం 6 చోరీ కేసులు నమోదై ఉన్నాయని, ఒకసారి పీడీ చట్టం కింద కూడా నిర్బంధించబడినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన బోయిన్‌పల్లి ఎస్ఐ ఎన్. రమాకాంత్, ఫింగర్ ప్రింట్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుళ్లు జగదీష్, భూమయ్య, కానిస్టేబుళ్లు అచ్యుత్, లక్ష్మీనారాయణలను వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ అభినందించారు.

# పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

-ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 28 (తెలంగాణ పత్రిక)

పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి ప్రతి విడతలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ వేయించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ, ప్రతి విడతలో మళ్లీ చుక్కలు వేయించడం ద్వారా పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా తమ పిల్లలను సమీప పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కోరారు.



జిల్లాలో ఒక్క చిన్నారి పోలియో చుక్కలు మిస్ కాకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. పోలియో రహిత నిర్మల్ జిల్లా లక్ష్యంగా ప్రతి ఇంటికి అవగాహన కల్పించి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని, ప్రజలు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రాజేందర్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, చిన్నారులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యా గార్డెన్స్ లో స్పెషల్ ఇంటెన్సివ్ అవగాహన కార్యక్రమం

**-ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 28 (తెలంగాణ పత్రిక)



నిర్మల్ దివ్యా గార్డెన్స్ లో స్పెషల్ ఇంటెన్సివ్ అవగాహన కార్యక్రమంలో ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న పార్టీ శ్రేణుల కోసం అవసరమైతే తన గళం కూడా వినిపిస్తానని అన్నారు కొందరు అధికారుల తీరుపై పార్టీ శ్రేణులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, దీనిపై పరిపాలన పరమైన అంశాలను క్యాబినెట్ సమావేశంలో ప్రస్తావిస్తానని భరోసా ఇచ్చారు. ఎవరు కూడా నిరాశ నిస్పృహలకు గురి కావద్దని సూచించారు సమిష్టిగా కష్టపడి పనిచేసి పార్టీ బలోపేతం చేయడానికి పని చేయాలని హితవు పలికారు బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ పేరుతో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయో దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల ప్రక్షాళన అంటూ రాజకీయ లబ్ధి పొందేందుకు కేంద్ర బీజేపీ సర్కార్ ప్రయత్నాలు చేయడం సరికాదని, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి పాటుపడాలని ఉద్బోధించారు. ఈ నెల రోజుల పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, బూత్ లెవల్ ఏజెంట్స్ అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించకుండా చూడాలని కోరారు. అర్హులైన ఓటు తొలగింపుతో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలపై క్షేత్ర స్థాయిలో సమీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.

# భారతరత్న శ్రీ పి. వి. నరసింహారావు గారి 105వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

పాపన్నపేట, జూన్ 28:(తెలంగాణ పత్రిక)



భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న పి.వి. నరసింహారావు 105వ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లోని పి.వి. ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ స్మారక కార్యక్రమంలో పి.వి. కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి పి.వి. గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీజేఫ్) చాంబర్స్ కమిటీ చైర్మన్, పి.వి. నరసింహారావు కుమారుడు శ్రీ పి.వి. ప్రభాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై తన తండ్రి సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘన నివాళులర్పించారు. అనంతరం డా. జితేందర్ రావు తనుగుల (తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు), ఎం. హరి బాబు తదితరులతో కలిసి మహానేతకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.వి. ప్రభాకర్ రావు మాట్లాడుతూ, పి.వి. నరసింహారావు మరణించి ఎన్నో సంవత్సరాలు గడిచినా ప్రజల హృదయాల్లో ఆయనకు లభిస్తున్న ఆదరణ, గౌరవం ఏమాత్రం తగ్గలేదని అన్నారు. దేశ ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టి భారతదేశ అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేసిన మహానేతగా పి.వి. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. నిజాయితీ, నిస్వార్థ ప్రజాసేవ, దూరదృష్టి, సమర్థ నాయకత్వం వంటి ఆయన విలువలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని, యువత వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు వక్తలు పి.వి. నరసింహారావు దేశ ఆర్థిక, విద్యా, విదేశాంగ, పరిపాలనా రంగాల్లో చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. ఆధునిక భారత నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని, దేశాభివృద్ధి పథంలో ఆయన చూపిన మార్గం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పి.వి. కుటుంబ సభ్యులు, రాజకీయ నాయకులు, సీనియర్ జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు మహానేతకు మరోసారి ఘనంగా నివాళులర్పించి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సంకల్పించారు.

# సమభావన అంటే ఏమిటి?

**-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి ,జూన్ 28,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మనిషి స్వభావం చాలా చిత్రమైనది.బండరాయిలో శిల్పాన్ని చూస్తాడు.చె ట్ల ఆకుల్లోఔషధగుణాలు చూస్తాడు.కాని,తోటిమని షిని మనిషిగా చూడడు. మానవత్వంమరచిపోయితనకన్నా తక్కువ స్థాయి వారిని ఎంతో హీనంగా చూస్తాడు. మనిషిసంఘజీవి, ఒంటరిగా జీవితం సా గించలేడు. ఎంత గొప్ప వారైనా తనకన్నా తక్కు వ స్థాయి వారిపై ఆధా రపడవలసిందే. ఉన్నత పదవుల్లో ఉన్నవారు చి న్న పనులు చేసుకుంటూ జీవించేవారిని చిన్న చూ పు చూడకూడదునిజా నికి ఈ సమాజంలో ప్రతి వ్యక్తీప్రత్యేకమే.అందరిపట్లా సమభావం కనబర చాలి గాని హీనభావం ఉండకూడదు. మనిషి నిత్యం ఆరాధించే దైవా నికి ఎలాంటి పక్షపాత వై ఖరీలేదు.రామాయణంలో శ్రీరాముడు ప్రతి ఒ క్కరినీ తన బిడ్డలుగా భావించి పరిపాలనసాగిం చాడు. అరణ్యంలో చెట్ల ను, పక్షులను చివరికి రాక్షసులను కూడా తన ప్రేమతత్వంలో ముంచి ఉత్తముడిగా నిలిచాడు. ఆ భగవంతుడికిసర్వమా నవాళిపై అపారమైన ద య ఉంది.ఆయనకు ఏ జీవుడిపైనా రాగద్వేషాలు కాని, ఇష్టం గానీ, అయి ష్టం గానీ లేవు. కుండ పో తగా వాన కురుస్తూంటే శ్రీకృష్ణుడు గోవర్ధనగిరిని గొడుగులా ఎత్తి పట్టుకుని గోవులతో సహా ఆబాల గోపాలాన్ని రక్షించాడు. పాండవ రా యబారిగా హస్తినా పురా నికి వెళ్ళి నప్పుడు శ్రీకృష్ణ డు విదురుడికి అతిథిగా వెళ్ళాడు. కౌరవులకు విదురుడు తక్కువ కులంవాడు అనే భావం ఉంది. తన భక్తిలో కుల మతాలకు చోటు లేదనే సత్యాన్ని ప్రకటించేం దు కు విదురుడి ఆతిథ్యాన్ని స్వీకరించాడుఆపరమాత్మ. సమదృష్టి కలిగిన వారు ప్రశాంత మనుస్కు లై ఉంటారు. అందరిపట్లా ప్రేమభావం కలిగి ఉంటా రు. భేదభావం కలవారు నిత్యం పగ,ప్రతీకారాలతో రగిలిపోతుంటారు.దుర్యో ధనుడు ఆ కోవకు చెంది నవాడే. అతడు రారాజు అయినా అంతిమక్షణం వరకు పాండవులపట్ల ద్వేషం పెంచుకుని అ శాం తితో బతికాడు. భేదభా వం కలవారికి ధర్మంపట్ల ఎలాంటి ఆసక్తి ఉండదు, వారికి శాంతి రుచించదు. మంచి మాటలు ఎన్ని చెప్పినా వారు వినరు. నిత్యం తమ ధోరణి లోనే జీవించి దుష్ఫలితాలు పొందుతారు. అంతిమం గా వినాశనం పొందడం తప్ప మరోమార్గం వారికి లేదు.నన్ను సర్వ భూతా ల్లోను, సర్వ భూతాల్ని నాలోను చూసేవాడు ఎప్పటికీనానుంచివేరు కాదు, నేను అతడినుంచి వేరుకాదుఅని గీతలో పరమాత్మ బోధించాడు. అందుకే అందరినీ సమ దృష్టితో చూడాలి. అంద రూ మనల్నిప్రేమిస్తూ,గౌర విస్తూ ఉంటే మనకెంతో సంతోషంగా ఉంటుంది. అలాంటి సంతోషం, గౌ రవానికి మనం అర్హత పొందాలంటే మనం కూడా ఎదుటివారిని అభిమానించాలి. గౌరవం ఇస్తేనే గౌరవం తిరిగి లభి స్తుంది. అవమానకరంగా మాట్లాడితే దుష్ఫలితాలు అనుభవించక తప్పదు. రామకృష్ణ పరమహంస పేద,ధనికతారతమ్యాలను పాటించలేదు. స్త్రీల ను, పురుషులను సమా నంగాభావించేవారు.ఆయన శిష్యుడైన వివేకా నందస్వామి దరిద్రంలో బాధపడే సాటిమనిషిని నారాయణుడిగా భావిం చాలని బోధించేవారు. ప్రభువైనా చండాలుడైనా ఒక్కటే అన్నాడు అన్నమ య్య. ఏ కొండకోనల్లోనో పుట్టి ప్రవహిస్తుంది జల ధార. మార్గమధ్యంలో అన్నింటినీ చేరి జీవకళ నింపుతుంది. అలాగే ఎవరో వేసిన విత్తనం నుంచి చెట్టు ఎదిగి అం దరికీ ఫలాలు అంది స్తుం ది. ఇలాంటి ప్రకృతి ధర్మా న్ని ప్రతి మనిషీ అలవర చుకోవాలి.సమభావన అంటే ప్రేమభావన. ఆ భావనతో మనం తోటి వారిని కరుణ, దయ, ఉపకారం వంటి దైవీ గు ణాలతోఆనందపరచాలి. అప్పుడే జన్మ సాఫల్య మవుతుంది.

# మీ పిల్లల బంగారు భవిత కోసం ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేయించాలి

**-గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు**

గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 28
.(తెలంగాణ పత్రిక):-



మహబూబాబాద్ జిల్లా, ఆదివారం రోజున స్థానిక గూడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సంటి స్వామి, గూడూరు మండల కేంద్రం పరిధిలోని అయోధ్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామ సర్పంచ్ భూక్య సుహాసిని అభిరామ్ నాయక్, ఉప సర్పంచ్ బూరుగు సాయి కుమార్ గౌడ్ లు, తీగల వేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఒడ రాంబాబు ఆధ్వర్యంలో, తీగల వేణి గ్రామ సర్పంచ్ ధరావత్ రాజు, ఉప సర్పంచ్ శోభ, అదేవిధంగా పలు గ్రామాలలోని సబ్ సెంటర్ లలో, ఆ గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్ లు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదానంతరం తీగల వేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఒడ రాంబాబు మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీగలవేణి పరిధిలో 11 కేంద్రాల్లో పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు 914 పిల్లలు ఉన్నారు. వీరిలో 865 మందికి పోలియో చుక్కలు వేశామని, 29, 30 తేదీలలో ఇంటింటికి సర్వే చేసి మిగిలిన పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. తదానంతరం అయోధ్య పురం సర్పంచ్, ఉపసర్పంచ్ లు మాట్లాడుతూ... నేడు మనం జరుపుకుంటున్న ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనడం మనందరి బాధ్యతని,ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ద్వారా, వారిని పక్షవాతం వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించవచ్చు."జీవితానికి రెండు చుక్కలు - పోలియోకు అంతిమ ముగింపు" అనే నినాదంతో, మన దేశాన్ని పోలియో రహిత సమాజంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కేంద్రం అదేవిధంగా మండల కేంద్రం పరిధిలోని పలు గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్ లు, పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వైద్యాధికారులు, టెక్నీషియన్లు, సబ్ సెంటర్ లలోని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రెండు చుక్కలు వేయించండి పోలియో నుండి కాపాడండి

**-పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన**
**-సర్పంచ్ పావని నరేందర్ గౌడ్**



పాపన్నపేట, జూన్ 28: (తెలంగాణ పత్రిక)

ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని గ్రామపంచాయతీ పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన పాపన్నపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పోలియోను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి చిన్నారికి రెండు చుక్కలు తప్పనిసరిగా వేయించాలి. తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలను పోలియో బూతులకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి చుక్కలు వేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజా ప్రతినిధులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన నితిన్ నబీన్



కామారెడ్డి, జూన్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నితిన్ నభీన్ వర్చువల్ గా కామారెడ్డి బీజేపీ జిల్లా కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం జాతీయ అధ్యక్షుడు నితిన్ నభీన్ సందేశాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మురళీధర్ గౌడ్ నరేందర్ రెడ్డి జిల్లా నాయకులు వివిధ మండలాల బిజెపి నాయకులు, కార్యకర్తలు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన పల్స్ పోలియో కార్యక్రమం



కామారెడ్డి ,జూన్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా లోని ఆయా మండలాల కేంద్రాలతో పాటు గ్రామాలలో సదాశివనగర్ మండల కేంద్రం తో పాటు భూంపల్లి జనగాం లింగంపల్లి తుక్కుజివాడి తిమ్మాజివాడి ఉత్తనూర్ వజ్జపల్లి. వజ్జపల్లి తండా. యాచారం తండా సజ్జనాయక్ తాండ. పూర్వ నాయక్ తాండ.తగ్గి కల్వరాల్. పద్మా జీవడి మొడేగం.అడ్లూరు ఎల్లారెడ్డి మర్కల్ తిరుమన పల్లి కుప్రియాల్ ధర్మరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈరోజు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. మొత్తం 3,044 మంది 5 సంవత్సరాల లోపు చిన్నారులు లక్ష్యంగా ఉండగా, 96.4% కవరేజ్ సాధించి 2,934 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయబడినాయి. ఈ కార్యక్రమంలో 80 మంది సిబ్బంది ( ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, వాలంటీర్లు), 2 సూపర్వైజర్ బృందాలు, 1 మొబైల్ టీమ్, 1 ట్రాన్సిట్ టీమ్ పాల్గొని 19 పోలియో బూత్‌ల ద్వారా సేవలు అందించారు. బూత్‌లో పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులను గుర్తించి, రాబోయే 2 రోజుల పాటు ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారు. ఐదు సంవత్సరాల లోపు ఏ చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని సదాశివనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. అస్మా అఫ్షీన్ కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ నాగరాజు మరియు ఏఎన్ఎమ్ లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

-సర్పంచ్ అబ్దుల్ రషీద్



ఊర్కొండ జూన్ 28 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేటలో ఆదివారం రోజు పోలియో చుక్కల కార్యక్రమం గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు ఈ పోలియో చుక్కలు వేయడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు చాలా ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఊర్మిళ, భాగ్య,ఉప సర్పంచ్ రేపని శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేసిన ఉపసర్పంచ్ శ్రీలత



ఓదెల జూన్ 28 తెలంగాణ పత్రిక

ఓదెల గ్రామంలో పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను పిల్లలకు వేసిన ఓదెల ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలియో చుక్క ప్రతి చిన్నారికి రక్షణ అని ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకోవాలని అన్నారు ఇప్పుడే పుట్టిన బిడ్డను ఉండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ప్రతి ఒక్కరు పోలియో చుక్కలు వేయించుకొని పిల్లల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు అందరం కలిసి కృషి చేద్దామని అన్నారు రెండు చుక్కలు జీవిత కాలం రక్షణ అని పేర్కొన్నారు కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణవేణి ఆశ వర్కర్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు ఉచిత ఎరువుల పేరుతో బీఆర్ఎస్ ధర్నా చేయడం హాస్యాస్పదం

-మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్‌పై కాంగ్రెస్ నాయకుల విమర్శలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 28, తెలంగాణ పత్రిక



రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామని హామీ ఇచ్చిన వారు ఇప్పుడు ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ కొడిమ్యాల మండల నాయకులు, తిప్పాయిపల్లి వార్డు సభ్యులు నరెడ్ల గౌతమ్ రెడ్డి విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పితే తల నరుక్కుంటానని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉచిత ఎరువులు ఎందుకు అమలు చేయలేదని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ప్రశ్నించాలని అన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, యూరియా అక్రమ వినియోగాన్ని అరికట్టి రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. తమ ఉనికిని కాపాడుకునేందుకే బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.చొప్పదండి నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, బీఆర్ఎస్ పార్టీ చేసిందేమీ లేదని విమర్శించారు. ఇకనైనా చౌకబారు విమర్శలు మానుకోవాలని, లేనిపక్షంలో నియోజకవర్గ ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.

## జేపల్లి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ

తెలంగాణ పత్రిక చారకొండ జూన్ 28



చారకొండ మండలంలోని జేపల్లి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ప్రశాంత్, శ్రీను, రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు మనందరి బాధ్యత అని అన్నారు.

## మిలియన్ మార్చ్ తలపించేలా ఉప్పల్ భగాయత్ భూ పోరాటం

-తెలంగాణ రక్షణ సేన పార్టీ జిల్లా నాయకురాలు:ఎండి సల్మా

శంకరపట్నం,జూన్28,తెలంగాణ పత్రిక

టీఆర్ఎస్ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఇచ్చిన పిలుపు మేరకు జూలై 2న నిర్వహించనున్న భూ పోరాటం 'ఉప్పల్ భగాయత్' కార్యక్రమాన్ని మిలియన్ మార్చ్‌ను తలపించేలా భారీ ఎత్తున విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ జిల్లా నాయకురాలు ఎండి సల్మా పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని అన్నారు . రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులు ఇప్పటికీ సొంత ఇంటి స్థలం లేక ఇబ్బందులు పడటం బాధాకరమని పేర్కొన్నారు.



తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులందరికీ 250 గజాల ఇంటి స్థలం ప్రభుత్వం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఈ భూపోరాటం ఒక చారిత్రాత్మక ఉద్యమంగా నిలవాలని ఆకాంక్షించారు. జూలై 2న ఉప్పల్ భగాయత్‌లో జరిగే కార్యక్రమానికి తెలంగాణ నలుమూలల నుంచి ఉద్యమకారులు, విద్యార్థులు, యువత, మహిళలు, రైతులు,ప్రజాసంఘాల నాయకులు, తెలంగాణ అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.మన భూమి-మన హక్కు అనే నినాదంతో ప్రతి ఉద్యమకారుడు ఈ పోరాటంలో భాగస్వామి కావాలని,ఉద్యమకారుల హక్కులు సాధించే వరకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని జిల్లా నాయకురాలు సల్మా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగు మల్లారెడ్డి,శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ చెన్నమల్ల చైతన్య,జిల్లా నాయకురాలు అతహర్,జంగా అపర్ణ,రోజా రెడ్డి,మల్లేశం, జైపాల్ రెడ్డి, నాగరాజు, రాకేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 24లోగా ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పూర్తి చేయాలి

-ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 28 (తెలంగాణ పత్రిక)

జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి అర్హ ఓటరు జూలై 24లోగా తమ వివరాలను నమోదు చేసి ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని 29వ వార్డులో జరుగుతున్న ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులతో మాట్లాడి పురోగతిని తెలుసుకున్నారు. అనంతరం కాలనీలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక సవరణ కార్యక్రమం జూన్ 25 నుంచి జూలై 24 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కాలంలో ఓటర్ల వివరాల సేకరణ, సవరణ, అనుసంధాన ప్రక్రియను విస్తృతంగా చేపడుతున్నట్లు చెప్పారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి రెండు ప్రతుల ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తారని తెలిపారు.



ప్రజలు ఫారాలను పూర్తిగా పూరించి, 2002 ఓటర్ల జాబితాలో తమ పేరు లేదా తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మ, నానమ్మ తదితర కుటుంబ సభ్యుల వివరాలు ఉన్నాయో లేదో పరిశీలించి, సంబంధిత సమాచారాన్ని ఫారంలో నమోదు చేయాలని సూచించారు. అనంతరం సంతకం చేసి, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటోను జతచేసి సంబంధిత బీఎల్‌ఓకు అందజేయాలని తెలిపారు. ఒక ప్రతిని బీఎల్‌ఓ వద్ద ఉంచుకుని, మరో ప్రతిని ఓటర్లు తమ వద్ద భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఓటర్లు తమ వివరాలను బీఎల్‌ఓలను సంప్రదించడం ద్వారా లేదా ఓటర్ ఈ సి ఐ గవర్నమెంట్ ఇన్ వెబ్‌సైట్‌లో ఎంపిక ద్వారా సులభంగా పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పించిన ప్రతి ఓటరి ఓటు భద్రంగా ఉంటుందని, ఫారాలు సమర్పించని వారి వివరాలు మాత్రమే తదుపరి పరిశీలనకు లోబడే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమంలో పాల్గొనడం ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొంటూ, జిల్లాలోని ప్రతి అర్హ ఓటరు జూలై 24లోగా తమ వివరాలను నమోదు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బీఎల్‌ఓ సమక్షంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా స్వయంగా తన ఓటు వివరాలను పరిశీలించారు. రీప్రింటెడ్ ఎన్యూమరేషన్ ఫారంలో 2002 ఓటర్ల జాబితా ప్రకారం ఉన్న వివరాలను నమోదు చేసి, పాస్‌పోర్ట్ సైజు ఫోటోను జతచేసి బీఎల్‌ఓకు అందజేశారు. ఈ సందర్భంగా జూలై 24 వరకు కొనసాగనున్న ప్రత్యేక ఎన్యూమరేషన్ కార్యక్రమంలో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొని ఫారాలను సమర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తహసీల్దార్ రాజు, వార్డు సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలు, కాలనీ వాసులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధాన్యం అక్రమ తరలింపు వ్యవహారంలో కఠిన చర్యలు

-పలువురు ఉద్యోగుల తొలగింపు.. మరికొందరిపై సస్పెన్షన్ వేటు

-బాధ్యులపై మరిన్ని చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 28, తెలంగాణ పత్రిక

ప్రభుత్వ ధాన్యం అక్రమ తరలింపు వ్యవహారంలో జిల్లా యంత్రాంగం చర్యలను వేగవంతం చేసింది. ఇప్పటికే క్రిమినల్ చర్యలు చేపట్టిన అధికారులు, తాజాగా శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకున్నారు.కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో బుక్ కీపర్‌గా పనిచేస్తున్న జంగిటి శ్రీనివాస్‌తో పాటు సంబంధిత ఐకేపీ వీఓఏ పి. పరశురాములును ఉద్యోగాల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఐకేపీ సీసీ ఎస్. శ్రీదేవిని సస్పెండ్ చేశారు.అదేవిధంగా రుద్రంగి గ్రామంలోని డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు గడ్డం స్వామి, బద్దెనపల్లి గ్రామంలోని పీఏసీఎస్ కొనుగోలు



కేంద్రం నిర్వాహకుడు గాజుల నవీన్‌లను కూడా విధుల నుంచి తొలగించారు.జిల్లా పౌర సరఫరాల శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు రాజశేఖర్, వేణులను కూడా విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కోనరావుపేట మండల ఏపీఎం పి. రాజేశం, సిరిసిల్ల పీఏసీఎస్ సెక్రటరీ బి. నరేష్‌లను సస్పెండ్ చేశారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పర్యవేక్షణ లోపం కారణంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, మేనేజర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా సహకార అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అలాగే ఆదిత్య లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేసి బ్లాక్ లిస్ట్‌లో చేర్చారు. మానాల గ్రామానికి చెందిన గడ్డం స్వామి అలియాస్ గడ్డం నర్సారెడ్డికి చెందిన అగ్రోస్ రైతు సేవా కేంద్రం ఫెర్టిలైజర్, సీడ్ లైసెన్సులను రద్దు చేశారు. వేములవాడలోని మల్లికార్జున రైస్ మిల్ పారిశ్రామిక లైసెన్స్ రద్దుకు సంబంధించి నోటీసులు జారీ చేశారు. ఈ అంశంపై రెవెన్యూ డివిజనల్ అధికారి, సిరిసిల్ల నేతృత్వంలోని కమిటీ విచారణ ఆధారంగా తదుపరి చర్యల కోసం నివేదికను పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు తెలిపారు.ధాన్యం దారి మళ్లింపు అంశంపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూర్తి స్థాయి విచారణ నివేదిక అందిన వెంటనే సంబంధిత బాధ్యులపై మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.

## ఆంజనేయుడి అనుగ్రహంతో కరవు పోవాలి





-నంగునూరులో భక్తాంజనేయ పునః ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొన్న హరీశ్ రావు

నంగునూరు, జూన్ 28(తెలంగాణ పత్రిక):

ఆంజనేయ స్వామి అనుగ్రహంతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. నంగునూరు మండల కేంద్రంలో ఆదివారం జరిగిన శ్రీభక్తాంజనేయ స్వామి పునః ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో కరువు ఏర్పడుతుందని అంటున్నారని చెప్పారు. ఆంజనేయ స్వామి అనుగ్రహించి కరువును నివారించి వర్షాలు సమృద్ధిగా కురిపించాలని ప్రార్థించారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. వేయి సంవత్సరాల కిందట రాష్ట్రకూటుల కాలంలో నిర్మించిన భక్తాంజనేయ స్వామి దేవాలయ పునః ప్రతిష్ఠా కార్యక్రమం జరగడం సంతోషకరమని చెప్పారు. స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. స్వామి వారి అనుగ్రహతో భవిష్యత్తులో నంగునూరు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితుడు ఆదిరాల సాయినాథ శర్మ, ప్రముఖ వేద పండితుడు జనమంచి సీతారామ శర్మ, పూజారి రామాచారి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి హరీశ్ రావుకు వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సనాదుల బాలపోచయ్య, ఉప సర్పంచి కోల శ్రీధర్ గౌడ్, నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు చౌడుచర్ల జయపాల్ రెడ్డి, చింతల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరులో మహిళా సమాఖ్యలకు శుభవార్త

**-16 గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలకు రూ. 1.60 కోట్లు మంజూరు**



**నంగునూరు, జూన్ 28(తెలంగాణ పత్రిక):**
సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని 16 గ్రామాల మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి రూ. 1.60 కోట్లు మంజూరు అయ్యాయని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. ఆదివారం నంగునూరులో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చేసిన ప్రత్యేక కృషి, నిరంతర చొరవ వల్ల మహిళా సమాఖ్య భవనాల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. మహిళల అభివృద్ధి, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు అందుబాటులోకి రావడం వల్ల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. గ్రామీణ మహిళల సాధికారతకు, ఆర్థిక స్వావలంబనకు, గ్రామీణాభివృద్ధికి ఈ భవనాలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మండలంలోని సర్పంచులు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి, మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను త్వరితగతిన గుర్తించి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వెంటనే ప్రారంభించి, సకాలంలో పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హన్మంతరావులకు నంగునూరు మండల మహిళా సంఘాల తరపున దేవులపల్లి యాదగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.

# వెల్దుర్తిలో నూతన జిల్లా గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ







**-విద్యాభివృద్ధికి గ్రంథాలయాలు కీలకమని మంత్రి వ్యాఖ్య**
**-పాఠకులకు ఆధునిక సౌకర్యాలతో నూతన గ్రంథాలయం**
**-గ్రంథాలయాల అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై అధికారులతో సమీక్ష**

**వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 28 (తెలంగాణ పత్రిక):**
వెల్దుర్తి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ భవనంలోని వివిధ విభాగాలను మంత్రి పరిశీలించి, అందుబాటులో ఉన్న పుస్తకాలు, దినపత్రికలు, వారపత్రికలు, మాసపత్రికలు, పోటీ పరీక్షలకు సంబంధించిన ప్రత్యేక గ్రంథాలు, సాహిత్య, విజ్ఞాన, చరిత్ర, వ్యవసాయం, విజ్ఞాన సాంకేతిక అంశాలపై ఉన్న పుస్తకాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రంథాలయాన్ని సందర్శించిన మంత్రి మాట్లాడుతూ, సమాజాభివృద్ధికి గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. విద్యార్థులు, యువత, ఉద్యోగార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. నేటి డిజిటల్ యుగంలోనూ పుస్తక పఠనానికి ఉన్న ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని, చదివే అలవాటు వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు జిల్లాలోని గ్రంథాలయాల పరిస్థితి, అవసరాలు, ఎదురవుతున్న సమస్యలను మంత్రికి వివరించారు. వాటి పరిష్కారంపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించి, గ్రంథాలయాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, పుస్తకాల విస్తరణ, పాఠకులకు మెరుగైన సేవలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతన గ్రంథాలయంలో విశాలమైన పఠన మందిరం, విద్యార్థులకు ప్రత్యేక అధ్యయన గదులు, రోజువారీ దినపత్రికలు, వార, మాస పత్రికలు, పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉపయోగపడే పుస్తకాలు, వివిధ రంగాలకు సంబంధించిన వేలాది గ్రంథాలు అందుబాటులో ఉన్నాయి. ఈ గ్రంథాలయం విద్యార్థులు, నిరుద్యోగ యువత, ప్రజలకు విజ్ఞాన కేంద్రంగా ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గ్రంథాలయ చైర్మన్ సుహాసిన్ రెడ్డి మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

# మల్కాపూర్ గ్రామంలో పరంపోగు భూమి కబ్జాపై రైతుల ఆవేదన

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 28, తెలంగాణ పత్రిక**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలోని గూగుల్ గుట్ట చుట్టూ సుమారు 35 ఎకరాల పరంపోగు భూమి ఉన్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో రైతులు ఐకేపీ (×ఖూ) వడ్లు పోసుకునే స్థలాన్ని ఏర్పాటు చేసుకున్నప్పటికీ, ప్రస్తుతం ఆ స్థలం రైతాంగ అవసరాలకు పూర్తిగా సరిపోవడం లేదని వారు అంటున్నారు.దీంతో భూమికి సర్వే నిర్వహించాలని రైతులు కోరగా, పరంపోగు భూమిలో సుమారు ఐదు



ఎకరాల వరకు కబ్జా జరిగినట్లు గుర్తించినట్లు గ్రామ రైతులు ఆరోపిస్తున్నారు.ఈ విషయాన్ని గ్రామస్థులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, సుమారు ఆరు నెలల క్రితం ఆర్ఐ (రెవెన్యూ ఇన్‌స్పెక్టర్) వచ్చి హద్దురాళ్లు పాతించినట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు కబ్జా తొలగించే చర్యలు చేపట్టకపోవడంతో, హద్దులు పాతించిన భూమిలోనే కబ్జాదారులు పంట సాగు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ భూమిని కాపాడుతూ కబ్జాలను తొలగించి, రైతుల వినియోగానికి పరంపోగు భూమిని అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ రైతులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# పిల్లల ఆరోగ్య భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలు

**-బి ఎల్ వై చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పిల్లలకి పోలియో చుక్కలు వేసిన మహేష్ యాదవ్.**

**తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జూన్ 28.**
హఫీజ్‌పేట్ డివిజన్‌లో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన బోయిని మహేష్ యాదవ్ హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో బీఎల్వై చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, బీజేపీ నాయకులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో రహిత భారతదేశ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా భవిష్యత్ తరాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జీహెచ్ఎంసీ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు, సామాజిక



కార్యకర్తలు, వాలంటీర్లు సమిష్టిగా కృషి చేస్తున్నారని ఆయన అభినందించారు. అదేవిధంగా హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని అన్ని పోలియో కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తల సేవలను గుర్తిస్తూ బీఎల్వై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్పాహారం మరియు తాగునీటి



సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించగా, స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు, జీహెచ్ఎంసీ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-జిల్లా కలెక్టర్ అంకిత్.**



**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 28**
జూన్ 29వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు

**-పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్ రావు**



**నంగునూరు, జూన్ 28(తెలంగాణ పత్రిక):**
పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు సూచించారు. నంగునూరులో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు పాల్గొన్నారు. స్థానిక పోలియో కేంద్రాన్ని సందర్శించిన హరీశ్ రావు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా పోలియో నిర్మూలనలో ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పక్షవాతంతో బాధపడుతున్న విజయసింహకు వీల్‌చైర్ అందజేసిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ పీఏ బైరి గంగామహి



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 28, తెలంగాణ పత్రిక**
మానవతా దృక్పథంతో స్పందించిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి, అనంతపల్లి గ్రామానికి చెందిన బైరి గంగామహి పక్షవాతంతో బాధపడుతున్న కన్నం విజయసింహకు వీల్‌చైర్ అందజేశారు.అనంతపల్లి గ్రామానికి చెందిన విజయసింహ పక్షవాతం (పెరాలసిస్) కారణంగా నడవలేని పరిస్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న బైరి గంగామహి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆదేశాలు, సహకారంతో వెంటనే స్పందించి వీల్‌చైర్ అందించారు. ఈ సందర్భంగా విజయసింహకు అండగా నిలిచి, కుటుంబానికి భరోసా కల్పించారు.విజయసింహ కుటుంబ సభ్యులు తమ కష్ట సమయంలో సహాయం అందించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణకు, ఆయన వ్యక్తిగత కార్యదర్శి బైరి గంగామహికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జంగా పురుషోత్తం, బూరుగు ప్రవీణ్ కుమార్, గణేష్, కొండ మలయ్య, గడ్డం రమేష్, నరేష్, సురేష్, యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంపై కళాజాత ప్రదర్శన



నంగునూరు, జూన్ 28(తెలంగాణ పత్రిక):
పల్స్ పోలియో కార్యక్రమంపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాంజలి రాజేశ్ బృందం ఆధ్వర్యంలో నంగునూరు మండలం కొండంరాజుపల్లిలో ఆదివారం కళాజాత నిర్వహించారు. సిద్ధిపేట జిల్లా కలెక్టర్ ఆదేశాలు, సమాచార పౌర సంబంధాల శాఖ ఏడి సూచనల మేరకు ఈ కళాజాత కార్యక్రమం నిర్వహించినట్లు కళాంజలి రాజేశ్ తెలిపారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో చుక్కల ప్రాముఖ్యత, బడి బాట, ప్రజా పాలనపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన వంటి సామాజిక అంశాలపై పాటలు, నాటికల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. చిన్నారులందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కళాకారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ బాయి, కళాకారులు కళాంజలి రాజేశ్, దీకొండ భాస్కర్, ముదిగొండ నర్సింలు, పుల్లూరు యాదగిరి, వీరబత్తిని వెంకటేశ్(వి.వి.కన్న), మోతే బాబు, సడిమెల రాజమణి, బండ మంజుల, ఎల్లగారి శేఖర్, ఏర్పుల నర్సయ్య పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది

-నంగునూరులో ఓటర్ల సమగ్ర సర్వేలో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్ రావు


నంగునూరు, జూన్ 28(తెలంగాణ పత్రిక):
అర్హుడైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. నంగునూరులో నిర్వహించిన ఓటర్ల సమగ్ర సర్వే కార్యక్రమంలో మాజీ మంత్రి టి.హరీశ్ రావు ఆదివారం పాల్గొన్నారు. సర్వే ప్రక్రియను పరిశీలించి అధికారులతో మాట్లా డారు. ఈ సందర్భంగా హరీశ్ రావు



ఎన్యూమరేటర్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు సకాలంలో చేయించుకోవాలని సూచించారు. అధికారులు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించి ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలని కోరారు.

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి హరీశ్ పరామర్శ

నంగునూరు, జూన్ 28(తెలంగాణ పత్రిక)
నంగునూరు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త దేవులపల్లి హరిబాబు కుటుంబాన్ని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు



ఆదివారం పరామర్శించారు. హరిబాబు కుమార్తె శిరీష (24)కొద్ది రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఆయన వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సనాదుల బాలపోచయ్య, పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కోల శ్రీధర్ గౌడ్, కోల మహేందర్ గౌడ్, సిరికొండ మణి, తుమ్మకోలు మహేందర్ రెడ్డి, ఉల్లి చిన్న మల్లయ్య, చింతల రాంరెడ్డి, దేవులపల్లి కనకయ్య, దేవులపల్లి రాజేందర్, పాపి గాని నరేశ్, అప్పిస నర్సింలు, గౌరబోయిన స్వామి, కొండిల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## దంపతులను ఆశీర్వదించిన హరీశ్ రావు

నంగునూరు, జూన్ 28(తెలంగాణ పత్రిక):
మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ ఆదివారం నంగునూరులో నూతన దంపతులను ఆశీర్వ దించారు. నంగునూరుకు చెందిన దాసరి లక్ష్మి రాజయ్య



దంపతుల కుమారుడు, బీఆర్ఎస్వీ నాయకుడు దాసరి రమేశ్ సోదరుడు దాసరి మహేశ్ వివాహం అర్చనతో ఈ నెల 25 వ తేదీన హుస్నాబాద్ లో జరిగింది. ఈ వివాహానికి పనుల ఒత్తిడి వల్ల మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు హాజరు కాలేకపోయారు. దీంతో ఆదివారం నంగునూరులోని దాసరి రాజయ్య ఇంటికి వెళ్లి నూతన దంపతులు మహేశ్, అర్చన ను ఆశీర్వదించారు.

## పోలియో రహిత భారతం అందరి బాధ్యత.



నంగునూరు, జూన్ 28(తెలంగాణ పత్రిక):
పోలియో రహిత సమాజాన్ని తయారు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సాదుల పవన్ కుమార్ అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో చుక్కలు వేయడం ద్వారా చిన్నారులకు అంగవైకల్యం రాకుండా కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రజిత, అంగన్వాడీ టీచర్లు ఇందిర, రాజవ్వ, ఆశా కార్యకర్త రజిత పాల్గొన్నారు.

## హుస్నాబాద్ నుండి కొండం రాజ్ పల్లి కి బస్సు సేవలు ప్రారంభం



నంగునూరు, జూన్ 28(తెలంగాణ పత్రిక):
సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ నుండి నంగునూరు మండలం కొండంరాజుపల్లికి బస్సు సేవలు ప్రారంభం అయ్యాయి. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాగు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఆదివారం బస్సుకు పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కొండంరాజుపల్లికి నుతనంగా ప్రారంభమైన బస్సు సేవల ద్వారా ప్రజలకు లాభం జరుగుతుందని బాగు శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయ పరికరాలు, విత్తనాల కొనుగోలు కోసం వెళ్లే ప్రజలకు, ధాన్యం, కూరగాయలను హుస్నాబాద్ మార్కెట్ కు తీసుకెళ్లే రైతులకు ఈ బస్సు సేవల ద్వారా మేలు జరుగుతుందని తెలిపారు. బస్సు సౌకర్యం లేక ముందు హుస్నాబాద్ ప్రాంతానికి వెళ్లడానికి కొండంరాజు పల్లి ప్రజలకు ఇబ్బంది అయ్యేదని చెప్పారు. ప్రజల ఇబ్బందులకు స్పందించి బస్సు సౌకర్యం ఏర్పాటు చెసిన బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఇందుకు సహకరించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బండి తిరుపతి, కొలుపుల బాలకిషన్, వార్డు సభ్యుడు మ్యాక రజనీకాంత్, ప్రధాన పెంతల తిరుపతి, మహేష్ యాదవ్ ఏళ్ల తిరుపతి, సాగర్ గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వరి పండించడంలో.. కొనడంలో దేశంలోనే నంబర్ వన్ మనమే

-మొదటిపేజీ తరువాయి:
వరి పండించడంలో.. ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ నంబర్వన్ అని అన్నారు పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తెలంగాణ దేశంలోనే అత్యధిక వరి ధాన్యాన్ని పండించి రైతుల నుంచి కొనుగోలు చేసిన రాష్ట్రంగా నిలిచిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నల్లగొండలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహించిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లలో నల్లగొండ మొదటి స్థానంలో నిలవడం జిల్లాలోని రైతుల కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. నల్లగొండలో ఓ నేత ధాన్యం కుప్పల వద్దకు వెళ్లి రాజకీయాలు చేశారని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా ఆలోచించకుండా రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శలు చేస్తున్నారని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల గురించి ప్రస్తావిస్తూ, ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్బీసీ, దిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించాలని కోరారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే నల్లగొండతో పాటు పరిసర ప్రాంతాల్లోని లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంటుందని, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## చేగుంట పట్టణంలో 108 కళాశాలతో అమ్మవారి ఊరేగింపు







చేగుంట జూన్ 28( తెలంగాణ పత్రిక) రిపోర్టర్)
చేగుంట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం నుంచి వాసవి మాత దేవాలయం వరకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 108 కళాశాలతో అమ్మవారిని భారీగా ఊరేగింపు నిర్వహించి దేవాలయంలో అమ్మవారికి అభిషేకం ఘనంగా నిర్వహించారు మూడు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలను అమ్మవారి అభిషేకంతో ప్రారంభమై కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పిడుగు పడి రెండు గేదెలు మృతి



పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 28.
పోతంగల్ మండలంలోని టాక్లి గ్రామంలో చిక్లే ప్రకాష్ రావు అనే రైతుకు చెందిన రెండు సూడి గేదెలు పిడుగు పడడంతో మృతి చెందాయనీ స్థానిక నాయకులు తెలిపారు. సుమారుగా రెండు గేదెల విలువ ఒక లక్ష ఎనభై వేలు రూపాయల ఖరీదు ఉంటాయని రైతు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని రైతు కుటుంబ సభ్యులు కోరారు.

## పూటకో పార్టీ పేరు మార్చుకునే మీరు మమ్మల్ని విమర్శిస్తారా

-మొదటిపేజీ తరువాయి 'మొన్న టీఆర్ఎస్, నిన్న బీఆర్ఎస్.. ఇలా పూటకో పార్టీ పేరు మార్చుకునే మీరు మమ్మల్ని విమర్శిస్తారా?' అంటూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో మంత్రి కోమటి రెడ్డి.. బీఆర్ఎస్పై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర అభివృద్ధి, గత పాలనలో జరిగిన అవినీతి, ప్రస్తుత ప్రాజెక్టుల పురోగతి వంటి అంశాలపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బయటికి వెళ్లిన ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి తిరిగి రావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 13 వేల కోట్ల రూపాయలతో హ్యామ్ రోడ్లను నిర్మిస్తోందని ఆయన తెలిపారు. అభివృద్ధి పనులను ఉద్దేశించి విమర్శలు చేసే వారిపై ఆయన విమర్శలు గుప్పించారు. పచ్చ కామెర్లు ఉన్న వారికి లోకం అంతా పచ్చగానే కనిపిస్తుందని వ్యాఖ్యానిస్తూ ప్రతిపక్షాలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాళేశ్వరం, ధరణి వంటి పేర్లతో గతంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించిన మంత్రి కోమటిరెడ్డి.. రాష్ట్ర వనరులు దుర్వినియోగం అయ్యాయన్నారు. తరచూ పార్టీలు మారుతూ విమర్శలు చేసే వారికే తాము సమాధానం చెప్పాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బీసీ సొరంగం ప్రాజెక్టు విషయంపైనా ఆయన స్పందించారు. కుర్చీ వేసుకుని సొరంగం పూర్తి చేస్తానని గతంలో చెప్పిన కేసీఆర్.. ఆ మాటను నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు. పనుల సమయంలో జరిగిన ప్రమాదాల్లో కార్మికుల మరణాలు చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు. అయితే ప్రభుత్వం కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకుందని, 2028 ఆగస్టు నాటికి ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన పనులకు అడ్డుపడుతున్నారని పేర్కొంటూ కేటీఆర్, కేసీఆర్, కిషన్ రెడ్డిలపై ఆయన విమర్శలు చేశారు. నకిరేకల్లో ప్రవహించే మురికి మూసీని వారు స్వయంగా చూడాలని సూచించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143